## నేడు జిల్లాలో పర్యటించనున్న మంత్రి హరీష్‌రావు

**మెదక్ అర్బన్, జూలై7 ప్రభాతవార్త:** పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనుటకు మంత్రి హరీష్‌రావు శనివారం జిల్లాలో పర్యటించనున్నారని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం తన ఛాంబర్‌లో ఆర్డీవోలు, సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మంత్రి శనివారం ఉదయం 10 గంటలకు నర్సాపూర్‌లోని సాయి కృష్ణ ఫంక్షన్ హాల్‌లో జిల్లాలో అర్హులైన గిరిజనులకు పోడు పట్టాలు అందజేయనున్నారని, ఇందుకు సంబంధించి పట్టాలు సిద్ధం చేయాలని జిల్లా గిరిజన సంక్షేమాధికారి, తహశీల్దార్లకు సూచించారు. అనంతరం పాపన్నపేట మండలం ఏడుపాయల్లో నిర్మించిన మూడు బ్రిడ్జిలు, సీసీ రోడ్డు, బాచారంలో నిర్మించిన రెండు పడకల గదుల ఇళ్లను ప్రారంభిస్తారని, ఇందుకు సంబంధించిన తగు ఏర్పాట్లు చేయవలసిందిగా నీటి పారుదల ఈఈని, పంచాయితీరాజ్ ఈఈని ఆదేశించారు. అనంతరం మెదక్ పట్టణం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉపశమన సంరక్షణ కేంద్రం, ఎంసీడీ క్లీనిక్, పోలీస్ క్వార్టర్స్‌ను మంత్రి ప్రారంభిస్తారని కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్లు ప్రతిమసింగ్, రమేష్, డీఆర్‌డీవో శ్రీనివాస్, నర్సాపూర్ ఆర్డీవో శ్రీనివాసులు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి విజయలక్ష్మి పాల్గొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట



వార్త

## నేడు మంత్రి చేతుల మీదుగా పోడు భూముల పట్టాల పంపిణీ

**నర్సాపూర్, జులై 7, ప్రభాతవార్త:**
నర్సాపూర్ పట్టణంలోనిసాయికృష్ణ గార్డెన్‌లో శనివారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నాడాయన నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు నర్సాపూర్ నియోజకవర్గంలోని 403 మంది లబ్దిదారులకు పోడు భూముల పట్టాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి లబ్దిదారులు తప్పకుండా హాజరు కావాలన్నారు. అనంతరం నర్సాపూర్‌లోని సాయికృష్ణగార్డెన్‌లో శనివారం జరిగే పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ రమేశ్ తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి తో పాటు జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, టిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు పంబళ్ళ బిక్షపతి, నాయకులు నాగరాజుగౌడ్, నర్సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



రామచంద్రారెడ్డి చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న మంత్రి హరీష్‌రావు తదితరులు

## స్వర్గీయ రామచంద్రారెడ్డి సేవలు మరవలేనివి : మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, జూలై 7, ప్రభాతవార్త :**
హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని రావి నారాయణరెడ్డి అడిటోరియంలో శుక్రవారం నిర్వహించిన స్వర్గీయ మాజీ ఎంపి సోలిపేట రాంచంద్రారెడ్డి సంస్మరణ సభలో మెదక్ ఎంపి ప్రభాకర్‌రెడ్డితో కలిసి రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు పాల్గొని అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామచంద్రారెడ్డి సిద్దిపేటకు, తెలంగాణ ప్రాంతానికి చేసిన సేవలు మరువలేనివని సర్పంచ్ స్థాయి నుంచి రాజ్యసభ వరకు అన్ని హోదాల్లో హుందాగా పని చేశారని తెలిపారు. సిద్దిపేట మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అయన రైతులకు చేసిన సేవలు మరవలేనివన్నారు. సిఎం కెసిఆర్ రాంచంద్రారెడ్డితో ఉన్న తనకున్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకొని చింతించారని తెలిపారు. సోలిపేట రాంచంద్రారెడ్డి విగ్రహాన్ని వారి కుటుంబ సభ్యులు ఎక్కడ స్థాపించాలని కోరుకుంటారో అక్కడే స్థాపించడానికి సిద్దంగా ఉన్నామన్నారు.

## ధరణి దరఖాస్తుల పరిష్కారం కొరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి

### రెవెన్యూశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి నవీన్ మిత్తల్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా అధికారులు

**సంగారెడ్డి బ్యూరో జులై 7,ప్రభాతవారత్త:**
ధరణి దరఖాస్తుల పరిష్కారం కొరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి సమస్యలను పరిష్కారించాలని,జివో 58,59 క్రింద వచ్చి ధరఖాస్తులను వేగవంతంగా పరిష్కారించాలని రెవెన్యూశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి నవీన్ మిత్తల్ జిల్లా కలెక్టర్‌లకు అదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి జిల్లా కలెక్ట కలెక్టర్లు,రెవెన్యూ అధికారులు, తహసిల్దార్లతో విడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిద ఆంశాలపై సమీక్షించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ జివో 58,59 క్రింద వచ్చి ధరఖాస్తుదారులు సంబందిత నిర్ణీత పేమెంట్‌ను సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ధరణి సంబందించి ఏలాంటి ధకఖాస్తులు పెండింగ్ లేకుండా ప్రత్యేక డ్రైవ్ చేపట్టి పరిష్కారించాలని కలెక్టర్లకు సూచించారు.హైదరాబాద్ సిసిఎల్‌ఏ కార్యలయం నుండి హజరైన జిల్లా కలెక్టర్ ఎ.శరత్ మాట్లాడు తూ జిఓ 58 క్రింద గతంలో వచ్చిన దరఖాస్తులు అన్నింటిని పరిష్కారించామని, అర్హులైన వారికి క్రమబద్దీకరణ దృవపత్రాలు అందజేయడం జరిగిందని అన్నారు.2023సంవతసరలంలో జివో 58,59 క్రింద వచ్చి ధరఖాస్తులు, ధరణిలోని వచ్చిన దరఖాస్తులకు సంబందించి తీసుకుంటున్న చర్యల గురించి కలెక్టర్ డాక్టర్ ఎ.శతర్ రెవెన్యూశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి నవీన్ మిత్తల్‌కు వివరించారు. విడియో కాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ సిసిఎల్‌ఏ కార్యలయం నుండి జిల్లా కలెక్టర్ ఎ.శరత్‌పాల్గోనగా, సంగారెడ్డి కలెక్టరేట్ నుండి ఆదనపు కలెక్టర్ వీరారెడ్డి,డిఆర్‌ఓ నాగేష్,సంబందిత సెక్షన్ అధికారి పాల్గోన్నారు.

## ఇద్దరు పిల్లల విక్రయాన్ని అడ్డుకున్న జిల్లా బాలల పరిరక్షణ అధికారులు

**మిరుదొడ్డి, జూలై 7, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం మల్లుపల్లి గ్రామంలో ఇద్దరు పిల్లలను విక్రయిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు బాలల సంక్షేమ సమితి అదేశాల మేరకు బాలల సంరక్షణ విభాగం అధికారులు ప్రొటెక్షన్ అఫీసర్ రాజు, శిశుగృహ సామాజిక కార్యకర్త రాజారాం, డిసిపియు సామాజిక కార్యకర్త అనితరాణి, కౌన్సిలర్ నర్సింలు వెంటనే బాల రక్షణ వాహనంలో మల్లుపల్లి గ్రామానికి చేరుకొని అడ్డుకున్నారు. పోచయ్య రేణుక దంపతులకు ఇద్దరు కుమారులు గౌతమ్(3), తరుణ్(18) నెలలు పిల్లలు ఉన్నారు. ఈ పిల్లలను పోచయ్య ఎవరికో గుర్తు తెలియని వ్యక్తులకు విక్రయిస్తున్నారని సమాచారం రావడంతో సర్పంచ్ సిద్ది భారతి భూపతిగౌడ్, అంగన్‌వాడీ టీచర్స్, అశా కార్యకర్తలతో కలిసి బృందం విచారణ చేయగా పోచయ్యకు పిల్లలను పోషించే పరిస్థితుల్లో లేదని ఉండడానికి ఇల్లు కూ డా లేదని అరోగ్య పరిస్థితి బాగ లేక పిల్లలను విక్రయించడానికి పాల్పడినట్లు తెలిసిందని అధికారులు తెలిపారు. రెస్క్యూ చేసిన పిల్లలను వైద్య పరీక్షల నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ అసుపత్రికి పంచినట్లు అధికారులు తెలిపారు. పోషించలేని పరిస్థితుల్లో ఉన్నవారు పిల్లలను జిల్లా బాలల పరిరక్షణ విభాగంకు అప్పగిం చినచో వారి సంరక్షణ బాధ్యతలను ప్రభుత్వం తీసుకుంటుందని అధికారులు తెలిపారు. పిల్లలు లేని దంపతులు ఎట్టి పరిస్థితుల్లో పిల్లలను అక్రమంగా తీసుకోవద్దని ఒక వేళ తీసుకుంటే మానవ అక్రమ రవాణా చట్టం కింద చర్యలు తీసుకుంటామని జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాము తెలిపారు.

## దత్తగిరి కాలనీలో చిరుధాన్యాల దుకాణం

**జహీరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** పట్టణంలోని దత్తగిరి కాలనీలో దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ (డిడిఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిరుధాన్యాల దుకాణాన్ని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు భిక్షపతి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా ఏఇఓ బిక్షపతి మాట్లాడుతూ ఆరోగ్యాన్ని అందించే పుష్కలమైన పోషకాలు కల్గిన చిరుధాన్యాలను ప్రతి ఒక్కరు నిత్యం స్వీకరించాలని సూచించారు. దుకాణంలో పాతపంటైన కొర్ర, సజ్జ, జొన్న, మినుము, పెసర్లు, కందులు, రాగులు తదితరాలు సరసమైన ధరలకే ప్రజలు అందుకునే అవకాశం ఉందన్నారు. ఎడిప చంద్రమ్మ, చిరుధాన్య రైతు, డిడిఎస్ విత్తన సంరక్షకురాలు లక్ష్మమ్మ, దుకాణం నిర్వాహకులు సంజీవ్, డిడిఎస్ సిబ్బంది వినయ్ కుమార్, బాలయ్య, మంజుల, మాణిక్యం పాల్గొన్నారు.

# భూ క్రమబద్ధీకరణ వేగవంతంగా పూర్తి చేయాలి



### జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్, జూలై7 ప్రభాతవార్త:**
జిల్లాలో భూ క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, తహశీల్దార్లతో నిర్వహిం చిన వీడియో కాన్ఫరెన్స్‌లో జీవో 58, 59, 76, 118 క్రింద భూ క్రమబద్ధీకరణ, ధరణి పెండింగ్ దరఖాస్తులు, ధరణిలో నూతన ఆప్షన్‌లపై సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులు, తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, ధరణి ఆపరేటర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ జీవో 59 క్రింద ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణకు లక్ష లోపు, 10 లక్షల పై రుసుము కట్టవలసి ఉన్న వారికి నోటీసులు ఇచ్చిన తక్షణమే వసూలు చేయాలని సూచించారు. పొడగింపు తరువాత నూతనంగా జీవో 58 క్రింద వచ్చిన 1230 దరఖాస్తులు, జీవో 59 క్రింద వచ్చిన 897 దరఖాస్తులను జిల్లా అధికారులు, తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లతో ఏర్పాటు చేసిన 21 సర్వే బృంధాలు గ్రామాలలో ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు, అటవీ భూములు ఉన్నాయో మ్యాపింగ్ చేసుకొని సరిహద్దులు ఏర్పాటు చేయాలన్నారు. ధరణి క్రింద పెండింగ్‌లో ఉన్న 4,271 దరఖాస్తులను పరిష్కరించవలసిందిగా సూచించారు. మండలాల్లో అర్హులైన లబ్ధిదారులకు ఇండ్ల స్థలాల పంపిణీకి స్థలాలను స్థలాలను గుర్తించి లేఅవుట్ సిద్ధం చేయాలని, గ్రామ పంచాయితీ తీర్మాణాలకు ప్రముఖ్యత ఇవ్వాలని తహశీల్దార్లకు సూచించారు. జిల్లాలో ఖాళీగా ఉన్న చౌక ధరల దుకాణాల భర్తీకి చర్యలు తీసుకోవడంతో పాటు నూతనంగా ఏర్పాటు చేయవలసిన చౌక ధరల దుకాణాలపై నివేదిక అందజేయాలని సూచించారు. శనివారం నర్సాపూర్‌లో రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి చేతుల మీదుగా పోడు పట్టాలు ఇచ్చుటకు మండల వారీగా పోడు పట్టాలు సిద్ధం చేసుకొని తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. హరిత హారం కార్యక్రమంలో భాగంగా సంపద వానాల క్రింద 24 బ్లాకులను గుర్తించామన్నారు. గృహలక్ష్మి క్రింద జనధన్ ఖాతాకు కాకుండా కొత్తగా మహిళా లబ్ధిదారుల పేర ఖాతాలు తెరిపించాలన్నారు. రెండు పడకల గదుల ఇళ్లకు సంబందించి పెండింగ్ లబ్ధిదారుల వివరాలు అందజేయాలని కలెక్టర్ తహశీల్దార్లకు సూచించారు. అదేవిధంగా నూతన ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులపై ప్రత్యే శ్రద్ధ వహించాలని తహశీల్దార్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రమేష్, నర్సాపూర్, తూప్రాన్ ఆర్డీవోలు శ్రీనివాసులు, జయయంద్రరెడ్డి, డీఎఫ్‌వో రవిప్రసాద్, తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డిని వెంటనే తొలిగించాలి

### గాంధీభవన్‌లో టీపీసీసీ నేతలకు ఫిర్యాదు



డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డిని తొలిగించాలని వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, జూలై 7, ప్రభాతవార్త :**
జిల్లా డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటి నుంచి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని నాశనం చేస్తూ కోవర్టుగా పని చేస్తున్నారని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు అన్నారు. ఈ మేరకు శుక్రవారం డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డిని తొలిగించాలని డిమాండ్ చేస్తూ గాంధీభవన్‌లో టీపీసీసీ, ఏఐసీసీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గజ్వేల్ నుంచి పోటీ చేసి కెసిఆర్‌కు అమ్ముడుపోయడాని అరోపించారు. అనంతరం టిఆర్‌ఎస్‌లో చేరి తిరిగి మళ్లి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి కోవర్టుగా పని చేయడంతో పాటు పార్టీలో నాయకులు, కార్యకర్తల మధ్య చిచ్చుపెడుతూ అంతర్గత కుమ్ములాటలకు కారణమవుతున్నారని అరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులను కాదని బిఆర్‌ఎస్‌కు మద్దతు ఇచ్చారని అరోపించారు. జిల్లాలో ఒక్కనాడు కూడా కార్యకర్తల సమావేశం నిర్వహించిన పాపానపోవడం లేదన్నారు. నర్సారెడ్డిని మార్చకుంటే జిల్లాలో పార్టీ మరింత దిగజారుతుందన్నారు. నర్సారెడ్డిని డీసీసీ అధ్యక్ష పదవి నుంచి తొలిగించాలని సిద్దిపేట, గజ్వేల్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పీసీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, సీనియర్ నాయకులు మల్లు రవికి గాంధీ భవన్‌లో కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మహేందర్ యాదవ్, పర్శరామ్, శ్రీనివాస్, నర్సయ్య, జయంత్, ప్రశాంత్, జగన్, శేషు , వేణు, ఎల్లం, బాబు, రాజు, నాగరాజు, ముత్యం, శేఖర్, స్వామి, భరత్, రాకేష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల ధరలకు రెక్కలు

### టమాట రూ.100, మిర్చి 150.. కొనాలంటేనే భయపడుతున్న ప్రజానీకం : ధరల నియంత్రణలో ప్రభుత్వం విఫలం



సంతలో కూరగాయలు కొనుగోలు చేస్తున్న మహిళలు

**రామాయంపేట,జూలై 7, ప్రభాతవార్త:**
ప్రతి రోజూ వంటల్లో టమాట లేనిదే గడవదు. వంట్లో టామాట లేకపోతే ముద్ద దిగదు... అలాంటి టమాట ఈ రోజు కిలోకు 100 నుండి 150 వరకు పరుగులు పెడుతుంది. టమాటతో పాటు మిగిలిన కూరగాయలు కిలో వందకు దగ్గరలో ఉన్నాయి.. ఇక నిత్యావసరాలు ఏది పట్టుకున్న బగ్గు మంటున్నాయి. పెరిగిన ధరలు ప్రజల బతుకుల్ని అల్ల కల్లోలం చేస్తున్నాయి.... ఏమి కొనాలో.... ఏమి తినాలో తెలియని పరిస్థితుల్లో ప్రజానీకం ఉన్నారు. భారీగా పెరుగుతున్న కూరగాయల ధరలు... 150కి చేరిన పచ్చిమిర్చితో ప్రజలు నానా రకాల ఇబ్బందులకు గురవుతున్నారు. ధరల నియంత్రణలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్న విమర్శలు వినపడుతున్నాయి.

**టమోటా లేక ముద్ద దిగటం లేదా...**

పచ్చి మిర్చి ఘాటు తగలకపోతే తినట్టు అనిపించడం లేదా.. అయితే కొద్ది రోజులు ఆ రుచిని మర్చిపోవాల్సిందే మరి... ఎందుకంటే మార్కెట్లో వీటి ధరలు వేడెక్కుతున్నాయి. మిగతా కూరగాయల ధరలు సైతం కొండెక్కుతున్నాయి. ధర విని ఊసూరుమంటూ వెనక్కి తిరిగి వెళ్లిపోవడమో... లేక కిలో అనే చోట అరకిలో,పావుకిలోతనే సర్దుకోవడమో చేస్తున్నారు ప్రజలు. కేవలం వారం రోజుల వ్యవధిలోనే ఏం కోనెటట్టు లేదు.. ఏం తినెటట్టు లేదు అన్నంతగా మారింది పరిస్థితి. జేబు నిండా డబ్బులు వేసుకొని వెళ్లినప్పటికి సంచి నిండా కూరగాయలు రావడం లేదు. జేబులో డబ్బులు అయిపోతున్నాయి తప్పా..... చిన్న సంచినిండా కూడ కూరగాయలు రావడం లేదు. ఏటా ఈ సీజన్‌లో కూరగాయల ధరలు పెరుగుతాయని తెలిసినా... అవి ఊహకందని విధంగా చేరుకోవడం ప్రజలను తీవ్రంగా కలవరపడుతుంది. ఆకాశమే హద్దుగా, టమాట ధరలు పెరుగుతున్నాయి. ధర వింటనే పచ్చి మిర్చి మంటెక్కిస్తుంది. ప్రతికూల వాతావరణంతో ఒక్కసారిగా ధరలు పెరిగాయి. దిగుబడి తగ్గడంతో డిమాండ్ పెరిగింది. ధరలు పెరగడంతో కొనుగోలుదారులు లేక రైతు బజార్ వెలవెల పోతుంది. కిలో అనే చోట అరకిలోనే కొంటున్నారు. మరికొందరు ధర విని వచ్చిన దారిన వెళ్లిపోతున్న పరిస్థితి కనిపిస్తుంది. టమాట, మిర్చితో పాటు ఆకు కూరలు,కొత్తిమీర, కరివేపాకు,పూదీనా అన్నిం టి పరిస్థితి అంతేలా ఉంది. వారం రోజుల వ్యవధిలోనే మార్కెట్లోకి వెళితే అక్కడ ధరలను చూస్తే గుండే గుబులు మంటుంది. వారం క్రితం కిలో 40 పలికిన టామాట, రెండు రోజుల క్రితం కిలో 80కి చేరింది. ఇప్పుడు 100 నుండి 120కి పలుకుతుంది. అంటే ఒక్క 10 రుపా యలకు ఒక్క టమాట కూడ రాని పరిస్థితి ఉంది. టమాట నిగనిగలాడితే వ్యాపారి చెప్పిన ధరకే కొనాల్సిన పరిస్థితి. ఒకప్పుడు రెండు మూడ కిలోల టమాట కొనుగోలు చేసిన వారు సైతం అరకిలో కొనడానికి కూడ వెనుకాడు తున్నారు. ఒక్క టమాటనే కాదు ఇతర కూరగాయల ధరలు కూడ మండిపోతున్నాయి. కిలో పచ్చి మిర్చి 150కి పైనే ఏ కూరగాయలైన కిలో 60 నుండి 120 చెబుతున్నా రు. దినికి కారణం అకాల వర్షాలు, అతి అధిక ఉష్ణోగ్రతలు వాతావరణం అనుకూలించ ఉత్పత్తి తగ్గిపోయింది. రైతు బజారుకు వెళితే అన్ని కూరగాయలు తక్కువ ధరకు దోరుకుతాయని అశిస్తాము.కానీ అక్కడే ధరలు మండిపో తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో అన్ని చోట్ల ఇదే పరిస్థితి కనిపిస్తుంది. నిత్యం వినియోగదారులతో కలకలలాడిన మార్కెట్లు ప్రస్తుతం ధరలతో వెలవెలబోతున్నాయి. అమ్మో అంత రేటా అంటూ వచ్చిన దారినపోతున్నారు. పెరిగిన కూరగాయల ధరలతో దినసరి కూలీలు మధ్యతరగతి ప్రజలు అల్లాడిపోతున్నారు. బడుగు జీవులకు ప్రస్తుతం కూరగాయలు అందుబాటులో లేవని చెప్పాలి. నిత్యావసర వస్తువులతోపాటు కూరగాయల ధరలు కూడ పెరుగుతున్న పరిస్థితి. సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు ఇబ్బందికరంగా మారుతుంది. టమాట మిర్చి ధరలు మరింతగా పెరిగే అవకాశం ఉందని వ్యాపార వర్గాల చెబు తున్నాయి. అయితే చాలా రోజుల తరువాత టమాట రైతు ల ముఖాలలో చిరునవ్వులు కనిపిస్తున్నాయి. ధర లేక నిన్న మొన్నటి వరకు టమటాలు రోడ్డు ప్రక్కన పడేసిన రైతులకుఇప్పుడు అదే టమాట సిరులు కురిపిస్తుంది. గతంలో వచ్చిన నష్టాలతో ఈసారి తక్కువగా టమాటను సాగు చేశారు. కొంద రైతులు భూ తల్లిని నమ్ముకొని మళ్లీ ధైర్యం చేసుకొని పంట వేసిన వాళ్లకు ఈ సారి మాత్రం కలిసొచ్చింది. ఇప్పుడు పెద్దరెటు లభిస్తున్నా... గతంలో వచ్చిన నష్టాలను పూడ్చుకోవడానికి కొంత ఒడ్డున పడేందుకు ప్రస్తుత ధర ఉపయోగపడుతుందనేది రైతుల మాట.

## మంత్రిని కలిసిన కార్పోరేషన్ చైర్మన్ తన్వీర్

**జహీరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్‌గా నియమితులైన మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్సీ స్వర్గీయ మహ్మద్ ఫరీదుద్దీన్ తనయుడు మహ్మద్ తన్వీర్ శుక్రవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును మర్యాద పూర్వకంగా కలుసుకుని పూల బొకేను అందించి కృతజ్ఞతులు తెలిపారు.



మంత్రి హరీష్‌రావుకు బొకేను అందచేస్తున్న దృశ్యం

తనకు అవకాశం కల్పించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ పదవికి న్యాయం చేస్తానని మంత్రి తన్నీరు హరీష్‌రావుకు హామి చేశారు. మహ్మద్ తన్వీర్‌కు మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రత్యేంగా అభిందించి ఆల్‌ద బెస్ట్ చెప్పారు. డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, కోహీరన ఎంపిటిసి కౌసర్ హన్నన్, బిఆర్‌ఎస్ నాయకులు బిజి సందీప్, యువ నాయకులు మర్రి బాల్‌రెడ్డి ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సూర్యచంద్రవర్మ

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మోసాలను ప్రజలకు వివరిస్తాం

### డీసీసీ ఓబీసీ సెల్ చైర్మన్ డాక్టర్ సూర్యచంద్రవర్మ

**చిన్నకోడూరు, జూలై 7, ప్రభాతవార్త :** ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో బిఆర్‌ఎస్, బిజెపి ప్రభుత్వాలు 9 యేండ్ల పాలనలో ప్రజలను మోసం చేయడం తప్ప ఒరగబెట్టిందేమిలేదని డీసీసీ ఓబీసీ సెల్ చైర్మన్ డాక్టర్ లక్కరసు సూర యచంద్రవర్మ అన్నారు. చిన్నకోడూరు మండల కేంద్రంలో శుక్రవారం ఓబీసీ డిక్లరేషన్ సన్నా హక సమావేశం మండల ఓబీసీసెల్ అధ్యక్షులు బంక చిరంజీవి అధ్యక్షతన నిర్వహించారు. డాక్టర్ బి.అర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించిన అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. సోనియాగాంధీ, రా హుల్‌గాంధీ, ప్రియాకంగాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రేవంత్‌రెడ్డి సూచనల మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తు న్నా మోసాలను ప్రజలకు వివరిస్తామన్నారు. ఇప్పటికే కాం గ్రెస్ పార్టీ రైతు, యూత్ డిక్లరేషన్ చేసిందన్నారు. గత కాంగ్రెస్ పాలనలో పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందయన్నారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చితీరుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలోని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఓబీసీ సెల్, పార్టీ నాయకులు ఎల్లం, దిలీప్, గరిపల్లి వెంకట్, మిద్దె ప్రసాద్, సత్య నారాయణ, సద్గురు, పోషమల్లయ్య, శ్రీను, అజ్జు యాదవ్, మధు, వినయ్, వినోద్, కుమార్, సిరాజ్, జావేద్ పాల్గొన్నారు.

## రాహుల్‌ను చూస్తే పిఎం మోడీకి భయం

### టీపీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలక్రిష్ణ



బీజేపీ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

**మెదక్ మున్సిపాలిటీ, జూలై7 ప్రభాతవార్త:**
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని చూస్తే ప్రధాన మంత్రి మోడీకి వణుకు పడుతుందని తెలంగాణ పీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ వ్యాఖ్యానించారు. శుక్రవారం గుజరాత్ హైకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ పట్టణంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు బీజేపీ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ మాట్లాడుతూ పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ న్యాయ వ్యవస్థపై పెత్తనం చేస్తూ రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా తీర్పులు వచ్చేలా ప్రభావితం చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం న్యాయ వ్యవస్థలో జోక్యం చేసుకుంటూ ప్రతిపక్ష నేతలకు వ్యతిరేకంగా తీర్పులు వచ్చేలా ప్రభావితం చేస్తున్నారని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ విధానాలు కార్పోరేట్లకు కొమ్ము కాసేలా ఉన్నాయన్నారు. అదానీకి దోచిపెట్టిన సొమ్ముపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంధించిన ప్రశ్నలకు దమ్ముంటే మోడీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పేద ప్రజల కోసం పనిచేసే పనిచేసే నిఖార్సయిన నేత రహుల్ గాంధీ మాత్రమేనని ఆయన వాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో చిన్నశంకరంపేట వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీ గొండ స్వామి, సీనియర్ కాంగ్రెస్ నేతలు డాకి స్వామి, నాగిరెడ్డి, బోయని విక్రం, జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా అధ్యక్షులు షేక్ సల్మాన్, పట్టణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సంజీవ్, బబ్లూ, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు డాకి నరేందర్, నవీన్, నాయకులు ఆమేర్, తేజ పాల్గొన్నారు

## వెలిమల పాఠశాలలో ఫ్రెషర్స్ డే

**రామచంద్రాపురం, జులై 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెలిమల తెలంగాణ మోడల్ స్కూల్‌లో శుక్రవారం ఫ్రెషర్స్ డేను ఆనందోత్స వాలతో ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో 7వ తరగతి నుంచి 10వ తరగతిలో విద్యను అందుకుంటున్న విద్యార్థులు 6వ తరగతిలో విద్యను ఆర్జించేందుకు చేరిన విద్యార్థులను సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట పాటలతో ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎ రాంప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయ బృందం కృతనిశ్చయంతో పని చేస్తున్నారని కొనియాడారు. పాఠశాల 10 వసంతాలు పూర్తి చేసుకుని 11వ సంవత్సరంలోని అడుగేడటం ఆనందంగా ఉందని, నో స్టూడెంట్ నుంచి నో సీట్స్ వరకు చేరుకున్నామని, ఇది పాఠశాల బృందం అంకిత భావానికి నిదర్శనమన్నారు. న్యాయ నిర్ణేతలు ఎంపిక చేసిన క్యూట్ బాయ్ లోకేశ్, క్యూట్ గార్ల్ గగన శ్రీలను గ్రామ మాజీ సర్పంచ్ ఆర్ మహిపాల్ గౌడ్ కిరీటాలు అందించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




ఫ్రెషర్స్ డేను జరుపుకుంటున్న విద్యార్థులు

## మేడ్చల్ మున్సిపల్ సర్వసభ్య సమావేశం

**మేడ్చల్, జులై 7. ప్రభాతవార్త :**
మేడ్చల్ మున్సిపల్ సదారణ సర్వసభ్య సమావేశం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహారెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలోని 23 వార్డుల్లో జరిగే అభివృద్ధి పనులతో పాటు 38 అంశాలపై చర్చించారు. సమావేశంలో రూ.159.80 లక్షల నిధుల అభివృద్ధి పనులను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా అమోదించారు. పలు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్, కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## పట్టువీడని విక్రమార్కుడు సర్పంచ్ పాండురంగారెడ్డి

**-కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యంగా ముందుకు అడుగులు**



కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తమ అధినేత వీర్లపల్లితో కలిసి వెళ్తున్న పాండు రంగారెడ్డి

**నందిగామ జూలై7,ప్రభాతవార్త :**
ముక్కుసూటి మాటకారి,మలిదశ తెలంగాణ రాష్ట్రా సాధనలో అలుపెరగని పోరాటం చేసి యుద్ధబేరి మేకగూడ సర్పంచ్ పాండు రంగారెడ్డి అటు గ్రామాభివృద్ధికి కంకణం కట్టుకోవడమే కాకుండా ఇటు కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.అధికార పార్టీ నాయకులు ఎన్ని అడ్డంకులు సృష్టించిన ,అభివృద్ధి పనులో పట్టువీడని విక్రమార్కుడిలా అదరకుండా,బెదరకుండా తనదైన శైలిలో అడుగులు వేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించే వరకు పోరాడిన పాండు రంగారెడ్డికి అధికార పార్టీ నేతలు గుర్తించకపోవడం చేతనే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చెప్పారు.తన జీవితం ప్రజాసేవకు అంకితమన్నారు. అభివృద్ధి పనులలో అడుగడుగునా అడ్డంకులు సృష్టించారని న్యాయం కోసం ప్రజల పక్షాన పోరాడితే పోలీసుల చేత కేసుల బనాయిస్తూ బెదిరింపులకు పాల్పడటం ప్రజా స్వామ్య విరుద్ధమని ఆవేదన వ్యక్తం చేశారు.షాద్‌నగర్ నియోజకవర్గంలో కంచుకోటగా ఉన్న కాంగ్రెస్ పార్టీకి పునర్జీవనం తెచ్చిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్‌కు మద్దతుగా ఉండి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటామని దీమా వ్యక్తం చేశారు.పార్టీ పటిష్ట పరచడంలో,అభివృద్ధికి బాటలు వేయడంలో వార్డు సభ్యుడు ముడావత్ సూక్యానాయక్,గ్రామ యువకులు పూర్తి సహకారమందిస్తున్నారని ,మేమున్నామంటూ ధైర్యాన్నిస్తూన్నారని స్పష్టం చేశారు.కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ఊరూర,వాడవాడలా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలను ఆకర్షిస్తూసైనికులా కదులుతున్నారు.

## బాధితుడికి ఆర్థిక సాయం



**చౌడపూర్ జూలై7,ప్రభాతవార్త :**
మండల కేంద్రం పేద కుటుంబానికి చెందిన గోరేపాషాకు బైక్ ప్రమాదంలో కాలు విరిగింది.విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి,పరిగి ఇంచార్జీ కాసాని వీరేష్ అందుబాటులో లేకున్నా స్థానిక నాయకులచే తక్షణ వైద్య ఖర్చుల కోసం 5వేల రూపాయలు ఆర్థిక సహాయం బాధితుడికి అందించారు.నిరుపేదలకు అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మాసయ్య ,కాసాని యువసేన సభ్యులు శేఖర్,క్రిష్ణ,దస్తగిరి,మందిపల్ సాయి,పవన్,హరీష్,నర్సిములు,రవి,నరేష్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తుంది

**-ఎంపిపి మందజ్యోతి ధీమా**



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డిని కలిసిన మందజ్యోతి

**కందుకూరు, జులై 7, ప్రభాతవార్త:**
తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన కేంద్ర మంత్రి రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలం తిమ్మాపురం ముద్దుబిడ్డ గంగాపురం కిషన్‌రెడ్డి ని కందుకూరు ఎంపిపి మంద జ్యోతిపాండు కలిసి ప్రత్యేక అబినందనలు తెలిపారు. ఈ సందర్భం గా ఎంపిపి జ్యోతిపాండు మాట్లాడుతు డిల్లికి రాజైనా తమ మండలానికి తన ఎంపిటిసి నియోజకవర్గం తిమ్మాపురం గ్రామానికి చెందిన రైతుబిడ్డ అని ఇది మాకు గర్వకారణమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కిషన్‌రెడ్డి నాయ కత్వంలో బిజెపి వచ్చే ఎన్నికలలో అదికారంలోకి వస్తుందని జ్యోతిపాండు దీమా వ్యక్తం చేశారు. బిజెపి పార్టీ బలోపేతానికి పనిచేయాలని రాష్ట్ర అధ్యక్షులు సూచించినట్లు వారు తెలిపారు.

## విఘ్నేశ్వరుని కృపకు పాత్రులు కావాలి

**శంకర్‌పల్లి, జూలై 07 ప్రభాతవార్త:**
శంకర్‌పల్లి మండలంలోని పొద్దుటూరు ప్రగతి రిసార్ట్స్ లో జరుగుతున్న సోమయాగ ఉత్సవాల్లో ప్రతి ఒక్కరు పాల్గొని విఘ్నేశ్వరుని కృపకు పాత్రులు కావాలని ప్రగతి గ్రూప్ చైర్మన్ డాక్టర్ జిబికె రావు తెలిపారు. 93 సంవత్సరాల తర్వాత నిర్వహిస్తున్న ఈ యాగ ఉత్సవాల్లో అందరు పాల్గొని భగవంతుని ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. ఈ యాగ ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు శుక్రవారం ఉదయం 9 గంటలకు సుబ్రహ్మణ్యం ఆహ్వానం, తృతీయ చితి పదానం, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ప్రగతి సుధమ ఆధ్వర్యంలో ప్రకృతి మాత ఫౌండేషన్ ప్రాంగణంలో ఈ నెల 13వ తేదీ వరకు ఈ యాగ ఉత్సవం కొనసాగుతుందన్నారు. యమ వరం దీక్షిత అనంత కృష్ణ వాజపేయ యాజి ఆధ్వర్యంలో ఈ సోమయాగ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి గ్రూప్ ఎండి అజయ్ చంద్ర, డైరక్టర్ రామకృష్ణ, ప్రొ.రామన్ నాయక్, గీతరెడ్డి (ఢిల్లీ), డాక్టర్ రవీందర్, ఎస్.వేణుగోపాల్, కె.రాఘవ రావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.



పొద్దుటూరు ప్రగతి రిసార్ట్స్ ప్రకృతి మాత ఫౌండేషన్ ప్రాంగణంలో జరుగుతున్న సోమయాగ ఉత్సవాలు

# భయపెడుతున్నావా..భయ పడుతున్నావా..?

## -మీతో నేను లో..పోలీసుల మొహరింపు పై కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ సుధాకర్‌రెడ్డి మండిపాటు.. -33వ వార్డులో పోలీసు బందోబస్తు మధ్య కొనసాగిన మీతో నేను కార్యక్రమం

**వికారాబాద్,జులై 07, ప్రభాతవార్త:**
స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని 33వ వార్డులో మీతో నేను కార్యక్రమం నిర్వహించారు. ఆ వార్డు కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డి కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కావడంతో కార్యక్రమాన్ని అడ్డుకుంటారనే ఉద్దేశంతో సుధాకర్‌రెడ్డిని పోలీలు గృహ నిర్భంధం చేశారు. అంతటితో ఆగకుండా ఇచ్చిన సమయానికంటే ముందుగానే 33వ వార్డులో భారీ పోలీసు బందోబస్తుతో మీతో నేను కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ నిర్వహించారు. ఈ విషయంపై కాంగ్రెస్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. కాలనీలోని ఇంద్రారెడ్డి పార్కులో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ, మీతో నేను కార్యక్రమం పోలీసు బంధోబస్తు మధ్య ఎమ్మెల్యే ఆనంద్ నిర్వహించడం సరైందికాదన్నారు. ఎమ్మెల్యే ఆనంద్ భయపడుతున్నారా..భయ పెడుతున్నారా అంటూ ఎమ్మెల్యే పై మండిపడ్డారు. సీఎం కేసీఆర్ బాటలో స్థానిక ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ నడుస్తున్నారని, కేసీఆర్ లెక్కలేని కుంభకోణాలు చేసి జైలుకు వెళ్ళేందుకు సిద్దంగా ఉన్నారని, అదే తీరుగా స్థానిక ఎమ్మెల్యే సైతం అక్రమాలకు పాల్పడుతున్నారని, రాబోయే రోజుల్లో జైలు పాలవడం ఖాయమని ఉద్ఘాటించారు. వికారాబాద్ పట్టణ అభివృద్ధిని అడ్డుకుని, ఇప్పుడు మీతో నేను పేరుతో ప్రజల్లోకి వస్తే ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. వికారాబాద్ పట్టణ అభివృద్ధి కుంటుపడటానికి కారణం ఎమ్మెల్యే పనితీరేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. 20వ వార్డు కౌన్సిలర్ మురళి మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన గతుకుల రోడ్లే మెతుకు కు దర్శనమిస్తాయని, ఏం మొఖం పెట్టుకుని మీతో నేను కార్యక్రమానికి వెళ్తున్నారో ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ చెప్పాలని అన్నారు. కొద్దిపాటి వర్షాలు కురిస్తే చాలు దోర్నాల్, నాగసముందర్ బ్రిడ్జీల వద్ద రోడ్డు దాటే పరిస్థితి లేదని, ఏళ్ళు గడుస్తున్న వంతెనలు సైతం పూర్తి చేయకుండా, ఎన్నికలు సమీపిస్తున్నాయని ఎమ్మెల్యే ఆనంద్ ప్రజలను పలుకరించేందుకు వెళ్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్క నియోజకవర్గామైన తాండూరులో వందల కోట్లు ప్రత్యేక నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తున్నారని, తోటి ఎమ్మెల్యేను చూసైనా ఎమ్మెల్యే ఆనంద్ అభివృద్ధి వైపు దృష్టి సారించాలంటూ హితవు పలికారు. లేని పక్షంలో రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారంటూ హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వి.సత్యనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాహెద్ మియా, బుచ్చయ్య, రెడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ సుధాకర్‌రెడ్డి

## దేవాలయాల అభివృద్ధికి కృషి



ఆర్‌ఎల్‌నగర్ ఓయు కాలనీలో కనకదుర్గా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి మల్లారెడ్డి

**కీసర,జులై7,ప్రభాతవార్త:**
దేవాలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.శుక్రవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి ఆర్‌ఎల్‌నగర్ ఓయు కాలనీలో కనకదుర్గా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి,వైస్ చైర్మన్ బండారి మల్లేష్,పట్టణ అధ్యక్షులు తేళ్ల శ్రీధర్,కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్,మాజీ వార్డు సభ్యులు సాయినాథ్‌గౌడ్, నాయకులు నాగేందర్,దయాకర్‌రావు,ఆంజనేయులు,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా తాండూరు అసెంబ్లీ ఇంచార్జ్‌గా సూరజ్‌సింగ్



రాష్ట్ర అధ్యక్షులు చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకుంటున్న సురజ్‌సింగ్.

**తాండూరు, జూలై 7, ప్రభాతవార్త :**
తెలుగుదేశం పార్టీ తాండూరు నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్‌గా సూరజ్‌సింగ్ ఠాకూర్‌ను నియమించారు. ఈ మేరకు తెదేపా రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో సూరజ్‌సింగ్ ఠాకూర్‌కు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సూరజ్‌సింగ్ మాట్లాడుతూ.. తాండూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్‌గా నియమించడం పట్ల రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ పరిధిలో పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి తెదేపా పార్టీ పూర్వవైభవానికి కృషి చేస్తానని అన్నారు. గ్రామాలలలో, వార్డులలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుభాష్‌యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శ

**తలకొండపల్లి జూలై7,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండలం పడకల్ గ్రామానికి చెందిన చెవిటి మల్లేష్ ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందాడు.ఇతనికే భార్య ముగ్గురు కుమారులు ఉన్నారు.గురువారం ఉదయం పొలం పనుల కోసం వెళ్లిన మల్లేష్ (38) ట్రాక్టర్ ప్రమాదానికి గురై పొలం సమీపంలోని అక్కడికక్కడే మృతి చెందాడు.చిన్న వయసులో చెవిటి మల్లేష్ మృతి చెందాడం పట్ల గ్రామస్తులు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తపరిచారు.శుక్రవారం మల్లేష్ స్వగ్రామం పడకల్లో దహన సంస్కారాలు నిర్వహించారు.బిజెపి నాయకులు టి.ఆచారి,నాగర్‌కర్నూల్ జిల్లా వైస్ చైర్మన్ బాలాజీ సింగ్‌లు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు.అనంతరం వారు మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమంలో మల్లేష్ అతని అన్న రాములు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని దళిత బంధు కింద రెండు కుటుంబాలకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.అనంతరం మృతుని భార్య జయమ్మకు వ్యక్తిగతంగా నాగర్ కర్నూల్ జిల్లా వైస్ చైర్మన్ ఠాగూర్ బాలసింగ్ 10వేల రూపాయలు, బిఆర్ఎస్ తలకొండపల్లి మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్ 5వేల రూపాయలు,స్థానిక జడ్పిటిసి 3వేల రూపాయలు,రెడ్ క్రాస్ సంస్థ అంజిరెడ్డి రూ.2వేలు,మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షుడు రమేష్,స్థానిక సర్పంచ్‌లు రమేష్,గోదాదేవి,రఘుపతి,దళిత సంఘాల నాయకులు దరువుల శంకర్,పెరుమాళ్ల నరసింహ,చవిటీ విజయ్ కుమార్,నాయకులు మద్దూరు సత్యం ,శంకర్ నాయక్,పాఠశాల ప్రాధానోపాధ్యాయులు జంగయ్య,అంజయ్య,గోవింద శ్రీను, స్థానిక నాయకులు అనిత శ్రీను,తిరుపతి,ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి : సిఐ రాములు



జిల్లా ఎస్పీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న కొడంగల్ నూతన సీఐ సీఐ రాములు

**కొడంగల్,జూలై 7ప్రభాతవార్త**
శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు పోలీసులకు సహకారించాలని కొడంగల్ నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన ఎ.రాములు అన్నారు.ఇదివరకు ఇక్కడ సీఐగా విధులు నిర్వహిస్తున్న పి.శంకర్ సాదారణ బదిలీల్లో భాగంగా ఐజీపీ కార్యాలయానికి బదిలీపై వెళ్ళారు.ఆయన స్దానంలో హైద్రాబాద్‌లోని ఐజీపీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎ.రాములు కొడంగల్ సీఐగా బదిలీపై వచ్చారు.ఈ మేరకు శుక్రవారం ఆయన సీఐగా పదవి బాధ్యతలు చేపట్టిన ఆయన అనంతరం జిల్లా కేంద్రంలోని ఎస్పీ ఎన్.కోటిరెడ్డిని మర్యాద పూర వ్వకంగా కలిశారు.అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతు కొడంగల్ సర్కిల్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.కాగా కొడంగల్ సీఐగా పదవి బాధ్యతలు చేపట్టిన రాములును స్దానిక ఎస్సై రవిగౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు.

## ఘనంగా గ్రామదేవత పోచమ్మ బోనాలు

**బొంరాస్‌పేట్,జూలై7,ప్రభాతవార్త :**
గ్రామదేవత పోచమ్మ బోనాలను బొంరాస్‌పేట్ మండలం నాగిరెడ్డి పల్లిలో శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించడం జరిగిందని గ్రామ సర్పంచ్ హన్మంతు తెలిపారు. మహిళలు ఇంటిలో అమ్మవారికి ప్రత్యేకంగా నైవేద్యం తయారుచేసి నెత్తిన బోనాలతో గ్రామం నుండి అమ్మవారి దేవాలయంకు బయలు దేరి నైవేద్యంను సమర్పించి తమ మొక్కులను చెల్లించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు పాల్గొన్నారు.



బోనాలతో బయలుదేరిన మహిళలు.

## తెలంగాణలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుంది

**-ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి**

**ఆమనగల్లు, జూలై07, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న సుస్థిర పాలనతో వచ్చే ఎన్నికలలో మరోసారి బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించి హ్యాట్రిక్ కొడుతుందని ఆపార్టీ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సంక్షేమం, అభివృద్ధిని సమపాలనలో అందిస్తూ రాష్ట్రాన్ని స్వల్ప కాలంలోనే దేశానికీ ఆదర్శంగా తీర్చిదిద్దారని ఆయన కొనియాడారు. శుక్రవారం ఎమ్మెల్సీ నారాయణరెడ్డి నగరంలోని తన నివాసంలో మండలానికి చెందిన పలువురులకు సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేశారు. ఆమనగల్లు, కడ్తాల, తలకొండపల్లి మండలాలకు చెందిన పలువురులు అనారోగ్య బారినపడి ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొంది కోలుకోవడంతో వారు ఆర్థిక సహాయం ఆర్జిస్తూ ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. ఈమేరకు వారికి ప్రభుత్వం సిఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం మంజూరు చేసింది. ఆమనగల్లు మండలం మేడిగడ్డ తండ ఈ. రమేశ్‌కు రూ. 56వేలు, ఎక్వాయిపల్లికి చెందిన జయమ్మకు రూ. 16వేలు, ఆమనగల్లు పట్టణానికి చెందిన సనా సిమ్రన్‌కు రూ. 14వేలు, శిరీషకు రూ. 19వేల విలువగల సిఎం రిలీఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈసంధర్భంగా ఎమ్మెల్సీ నారాయణరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన పట్ల ప్రజలలో సన్నగిల్లని విశ్వాసం ఉందన్నారు. 9ఏళ్ళ కాలంలో ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రగతి బాట పట్టించారన్నారు. విపక్షాలు ఎన్ని కుట్రలు పన్నిన ప్రజలు విశ్వసించే స్థితిలో లేరని నారాయణరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో విజయ్‌రాథోడ్, సురేందర్‌రెడ్డి, యాదయ్య తదితరులు ఉన్నారు.



లబ్దిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

## తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం : జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి



కుర్వగూడలో పర్యటించి సమస్యలను తెలుసుకుంటున్న జడ్పీటీసీ

**షాబాద్, జూలై 7, ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి తెలిపారు. పల్లె పల్లెకు పట్నం అవినాష్‌రెడ్డి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని అంతారం, కుర్వగూడ, బోడంపహాడ్, అప్పారెడ్డిగూడ గ్రామాల్లో పర్యటించి ప్రజాసమస్యలను గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రంలో ప్రతి ఇంటిలో పసిబిడ్డ నుండి పండు ముసలిదాకా సర్కారు సంక్షేమ ఫలాలు పొందినవారే ఉంటారన్నారు. సబ్బండవర్గాలకు సీఎం కేసీఆర్ సర్కారు అండగా ఉంటుందన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్ పనులు, ఇంకా మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేయిస్తామన్నారు. గ్రామాల్లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శి శ్రీరాంరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మెన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ శేఖర్‌రెడ్డి, సర్పంచులు బుయ్యని సంధ్యారాణి మల్లిఖార్జున్‌గౌడ్, పూజితశ్రీనివాస్‌గౌడ్, కృష్ణారెడ్డి, దర్శన్, మహేందర్‌రెడ్డి, మల్లేష్, ఎంపీటీసీలు వనిత, సరళరాంచెంద్రారెడ్డి, నాయకులు మల్లిఖార్జున్ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్, యాదిరెడ్డి, జగ్గారెడ్డి తదితరులు ఉన్నారు.

## బడుగు, బలహీన వర్గాలకు అండగా ఎంఆర్‌పిఎస్

**-ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు స్వామిదాసు**

**పెద్దేముల్, జులై 7, ప్రభాతవార్త:**
బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతితో పాటు వారికి అండగా యంఆర్‌పిఎస్ ఎంతో కృషిచేసిందని యంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు స్వామిదాసు అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండలంలోని మారెపల్లి, జనగాం గ్రామాలలో యంఆర్‌పిఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామిదాసు మాట్లాడుతూ యంఆర్‌పిఎస్ 29 సంవత్సరములోకి అడుగిడుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని జెండా ఆవిష్కరించినట్లు తెలిపారు.యంఆర్‌పిఎస్ సాధించిన విజయాలు, పోరాడిన పోరాటాలను గుర్తుచేస్తు ఆరోగ్యశ్రీ, వృద్దాప్య,వికలాంగుల పింఛన్ల లాంటి విజయాలను సాధించామని అన్నారు. యంఆర్‌పిఎస్ మాదిగలకే కాకుండా బహుజనులందరికి తోడ్పాటు, సహకారాన్ని అందించడంలో సందేహించవద్దని గుర్తుచేశారు. యంఆర్‌పిఎస్ బలోపేతానికి కృషిచేస్తు, అందులో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి.రాజు, టి.దేవప్ప, దస్థప్ప, వెంకటేష్, అశోక్, రాజా, రత్నం, బాల్‌రాజ్ సంపత్, మారెపల్లి గ్రామ కమిటి అధ్యక్షుడు జగదీష్, హరిసూధన్, ఎల్లప్ప, రాజు, బాలు, సుదర్శన్, సంగప్ప, ప్రేమ్‌కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.



మారెపల్లిలో యంఆర్‌పిఎస్ జెండాను ఎగురవేస్తున్న నాయకులు

## ఛత్రపతి శివాజీ స్ఫూర్తిగా ముందుకు నడవాలి

**-చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి**



చేవెళ్లలో చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ చేస్తున్న చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి

**చేవెళ్ల, జూలై 7, ప్రభాతవార్త**
యువత చత్రపతి శివాజీని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు నడువాలని చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని గుండంపక్కన చత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజను చేశారు. అనంతరం చేవెళ్ల మండల బిజెపి ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి విగ్రహం ఏర్పాటుకు తనవంతు సహయంగా రెండు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ హిందు సామ్రాట్ చత్రపతి శివాజీ మహరాజ్ అందరివాడని, ప్రతి ఒక్కరు అయనను అదర్శంగా తీసుకోవాలన్నారు.సైనిక కుటుంబంలో పుట్టి మహ చక్రవర్తిగా కీర్తి ప్రతిష్టలు సాధించారని, ఓటమి ఎరుగని మహవీరుడు చత్రపతి శివాజీ అన్నారు. యువత అయనను అదర్శంగా తీసుకుని దేశ భక్తిని అలవర్చుకోవాలన్నారు.చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బాల్‌రాజ్, కాంగ్రేస్ పార్టీ ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి,సీనియర్ నాయకుడు మర్పల్లి క్రిష్ణారెడ్డి, దేవర క్రిష్ణారెడ్డి, నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ నాయకుడు సున్నపు వసంతం, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి,చేగూరి బొజిరెడ్డి,చిలుకూరి శ్రీను, ధనుష్‌రెడ్డి,మానిక్యరెడ్డి,మంగళి యాదగిరి, కనకమామిడి తిరుపతి రెడ్డి,కసిరే వెంకటేష్, కేశపల్లి వెంకట్‌రాంరెడ్డి,ఇక్కరెడ్డిగూడ వెంకట్‌రెడ్డి,కటికే రమేష్, ప్రవీణ్, సందీప్‌గౌడ్, సాయి, వంశీగౌడ్, అనంద్‌రెడ్డి,అనంద్‌గౌడ్, సాయికిరణ్, మధుకర్‌రెడ్డి,జైసింహరెడ్డి,విష్ణు,బాబు,దండు సత్యానారాయణ, గుండాల రాములు, కుమార్, కుంచం శ్రీను, టెకులపల్లి శ్రీనివాస్, పత్తి సత్యానారాయణ తదితరులు పాల్గోన్నారు.

## ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం...జెండా ఆవిష్కరణ

**శామీర్‌పేట, జులై 7, ప్రభాతవార్త**
ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోతాయిపల్లి గ్రామంలో ఎంఆర్‌పిఎస్ జెండాను ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని పోతాయిపల్లి గ్రామంలో ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంఆర్‌పిఎస్ నాయకులు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై. అశోక్ మాట్లాడుతూ మాదిగల హక్కుల సాధనకు, ఎస్సీ వర్గీకరణ లక్ష్య సాధన దిశగ ఎంఆర్‌పిఎస్ గత 29ఏళ్లుగా పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. మాదిగల హక్కుల కోసం దండోరా (ఎంఆర్‌పిఎస్)ను ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. 29ఏళ్ల పూర్తిని పురస్కరించుకుని ఎంఆర్‌పిఎస్ దండోరా పండుగ వాతావరణంలో ఆవిర్భావ దినోత్సవ వేడకలను జరుపుకుంటుందన్నారు. మంద కృష్ణమాదిగ పుట్టిన రోజునే ఎంఆర్‌పిఎస్‌ను స్థాపించటం ఈ రోజు ఆయన పుట్టిన రోజును కూడ జరుపుకోవటం సంతోషంగ ఉందన్నారు. దండోరా ఉద్యమ ప్రస్థానం మాదిగల హక్కులతో పాటు సమాజానికి సాధించిన పెట్టిన ఫలితాలు కూడ ఉన్నట్లు ఆయన వివరించారు. మందకృష్ణమాదిగ కృషితోనే కాంగ్రెస్ ప్రభుత్వ వైఎస్ఆర్ హయాంలో ఆరోగ్యశ్రీ, ఫింఛన్లు పెంపు వికలాంగుల కోసం వికలాంగుల హక్కుల పోరాట సమితి ఏర్పాటు చేసి వికలాంగులకు అండగ నిలబడినట్లు, నేడు 4వేల రూపాయల వరకు వికలాంగుల ఫింఛను చేరటం ఎంఆర్‌పిఎస్ పోరాట కృషి ఫలితమేనన్నారు. వృద్దులకు, వితంతులకు కూడ ఫింఛను పెంచాలని కోరటం జరిగిందన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పైన స్పష్టమైన వైఖరి తెలియజేయాల ని,పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి ఎస్సీల్లో ఉండే 59కులాలకు న్యాయం చేయాలని ఎన్‌వై.అశోక్ డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో పెట్టె వరకు ఎంఆర్‌పిఎస్ పోరాటం కొనసాగుతుందని ఎన్.వై.అశోక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు బంగరిగల్ల శంకర్, ఎ.చంద్రశేఖర్, కె.రమేష్, బిఎన్ రాంమోహన్, కె.శ్రీనివాస్‌రావు, కె.నర్సింహ్మ, ఇ.మహేందర్, బి.శ్రీనివాస్, ఎన్.కృష్ణ, స్వామి, మేడి స్వామి, ప్రేమ్, ఎన్.వెంకటేశ, తదితరులు పాల్గొన్నారు.



పోతాయిపల్లిలో ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండాను ఆవిష్కరణ కార్యక్రమం జరిగిన దృశ్యం,పాల్గొన్న ..ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్,పలువురు నాయకుల దృశ్యం

## ప్రవీణ్ మృతి బాధాకరం : ఎమ్మెల్యే

**మెదక్ అర్బన్, జూలై7 ప్రభాతవార్త :** మెదక్ పట్టణానికి చెందిన యువకుడు, డ్రైవర్ చిల్వర ప్రవీణన అకస్మాత్తుగా మృతి చెందడం జరిగింది. ప్రవీణ్ మృతి చెందిన విషయాన్ని స్థానిక కౌన్సిలర్లు కృష్ణాగౌడ్, మధుసూదన్‌రావులు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. మెదక్ డ్రైవర్స్ అసోసియేషన్ వారి విజ్ఞప్తి మేరకు మృతి చెందిన ప్రవీణ్ అంత్యక్రియల నిమిత్తం వారి కుటుంబానికి తక్షణ సహాయం క్రింద 10 వేల రూపాయలను స్థానిక కౌన్సిలర్లతో బాధిత కుటుబానికి పంపించడం జరిగింది. బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఆరోగ్య తెలంగాణే బిఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యం

-ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

హుస్నాబాద్, జూలై07, ప్రభాతవార్త

ఆరోగ్య తెలంగాణే బిఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. శుక్రవారం రోజున పట్టణ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మాత శిశు సంరక్షణకు పెద్దపీత వేస్తూ మరో విప్లవాత్మకమైన పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. మాత శిశుసంక్షేమం కోసం న్యూట్రిషన్ కిట్లతో పాటు ప్రోటిన్స్, మినరల్స్, విటమిన్స్‌లను పోశకాహారం ద్వార అందిస్తూ రక్తహీనత తగ్గించడంతో పాటు హిమోగ్లోబిన్ శాతం పెంచడం జరుగుతోందన్నారు. ఈ సందర్బంగా పంపిణీ చేసేకిట్ల కై ప్రభుత్వం రూ 2వేలు ఖర్చు చేస్తుందన్నారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న మాతశిశు ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మెన్ రాయిరెడ్డి రాజారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, ఎంపిపి లకావత్ మానససుభాష్, ఎఎంసి చైర్మెన్ ఎడబోయిన రజినితిరుపతిరెడ్డి, ఆసుపత్రి సూపరిండెంట్ రమేష్‌రెడ్డితో పాటు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

### ప్రమాణ స్వీకారానికి హాజరైన ఎమ్మెల్యే

హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ నూతన పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే సతీష్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆలయ చైర్మెన్‌గా పూదరి లక్ష్మీనారాయణతో పాటు పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు.

## కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

సిఐటియు నాయకుడు బాల్‌నర్సయ్య



పంచాయతీ కార్మికులకు మద్దతు తెలిపిన సిఐటియు నాయకుడు

కొండపాక, జూలై 7, ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకుడు అమ్ముల బాల్‌నర్సయ్య ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంపిడిఒ కార్యాలయం ముందు కార్మికులు చేపట్టిన సమ్మె రెండవ రోజుకు చేరుకున్న సందర్బంగా ఆయన సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. సీఎం కేసీఆర్ పాలనలో కార్మికులు వెట్టి చాకిరికి గురి అవుతున్నరని అవేదన వ్యక్తం చేశారు. అర్హత కలిగిన కార్మికులను జూనియర్ కార్యదర్శులుగా నియమించాలన్నారు. పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని, మల్టిపర్పస్ విధనాన్ని రద్దు చేయాలని, ప్రమాధ బీమా సౌకర్యం కల్పించాలని, కార్మికులు పడ్డ శ్రమ వల్లనే గ్రామాలు పరిశుభ్రంగా ఉండి రాష్ట్రంలోని అనేక గ్రామ పంచాయతీలకు అవార్డులు వచ్చాయని గుర్తు చేశారు. పెరుగుతున్న నిత్యవసరాల ధరలకు అనుగుణంగా కార్మికులకు రూ॥ 19 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరం అయ్యే వరకు సమ్మెను కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో శ్రామిక మహిళ నాయకురాలు అమ్ముల బాల్‌లక్ష్మి, నాయకులు బర్మ కొమురయ్య, పోశయ్య, నర్సింలు, ప్రభాకర్, లక్ష్మణ్, శ్రీధర్, విజయ్, శంకర్, బాబు, బాగ్యలక్ష్మి, సాయి కుమార్, కర్ణాకర్, రవి, కళవ్వ, నర్సింలు, రాజవ్వ, లచ్చవ్వ, లక్ష్మి, నాగవ్వ, నరహరి, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం

కొండపాక, జూలై 7, ప్రభాతవార్త

దుద్దెడ గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు అనారోగ్యతో బోల్లు మల్లేశం అనారోగ్యంతో బాధపడుతు శు క్రవారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన చేనేత కార్మికుడు కావడంతో గ్రామానికి చెందిన నాయకులు అంత్య క్రియల కోసం ఆర్థిక సహాయన్ని అందించారు. సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు అరెపల్లి మహదేవ్ రూ॥ 5 వేలు, అనంతుల నరేందర్ రూ॥ 3వేలు, మంచాల పెద్ద శ్రీనివాస్ రూ॥ 2 వేలు, చేనేత సహకర సంఘం మాజీ అధ్యక్షుడు వద్దకొండ మల్లేశం 25 కిలోల బియ్యంతో పాటు వారం రోజులకు సరిపడ నిత్యవసర సరుకులను అందించారు. మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షుడు బొజ్జ మహదేవ్ సహా పాలక మండలి సభ్యులతో పాటు కుల సమాజం సభ్యులు రూ॥ 11 వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో అ సంఘం ఉపాధ్యక్షుడు వడ్లకొండ శ్రీహరి, ప్రధాన కార్యదర్శి చిలగాని శ్రీనివాస్, సభ్యులు బింగి వేణు, వైద్యుల లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు..

## ఓపెన్ స్కూల్‌లో అడ్మిషన్‌లు షురూ

**న్యాల్‌కల్, జూలై 7, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ విధానంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యను అందుకునేందుకు ఈ నెల 10వ తారీఖు నుంచి ఆగస్టు 10వ తేదీ లోపు ధరఖాస్తులు చేసుకోవాలని కో-ఆర్డినేటర్, ప్రధానోపాధ్యాయులు సచ్చిదానంద రెడ్డి, అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ వెంకట్‌రెడ్డిలు తెలిపారు. అభ్యర్తులు ఫీజును ఆన్‌లైన్ మీ-సేవ ద్వార చెల్లించి రసీదును అధ్యాయన కేంద్రాల కో-ఆర్డినేటర్‌లకు అందచేయాలన్నారు. పూర్తి వివరాలకు 9989131921ను సంప్రదించాలని ప్రధానోపాధ్యాయులు వివరించారు.

## ఉప కేంద్ర భవనానికి నిధులు మంజూరు

చిన్నశంకరంపేట, జూలై 7, ప్రభాతవార్త:

చిన్నశంకరంపేట పట్టణంలో వైద్య ఉప కేంద్ర భవనం నిర్మాణానికి రూ.20లక్షల రుపాయల నిధులు మంజూరయ్యాయని, భారస పార్టీ మండలాధ్యక్షుడు రాజు తెలిపారు. శుక్రవారం బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ త్వరలోనే ఉప కేంద్ర భవనం నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు. నిధులు మంజూరుకు కృషి చేసిన మంత్రి హరిష్‌రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి కన్వీనర్ లక్ష్మారెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశం, శ్రీను, హేమ చంద్రం, మహి పాల్‌రెడ్డి, శ్రీను, రాధ కిషన్, బోట్టు యాదగిరి, అంజయ్య, సత్తయ్య, మహేష్ తదితరులున్నారు.

# రెండో రోజు కార్మికుల నిరవధిక సమ్మె



గ్రామ పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెకు సంఘీ భావం ప్రకటిస్తున్న దృశ్యం



బెజ్జంకిలో నిరవధిక సమ్మె చేస్తున్న కార్మికులు



ఎంపిడిఒకు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిది :** గ్రామ పంచాయతీలో పని చేస్తున్న ఉద్యోగ, కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సిద్దిపేట పట్టణంలో ఎంపిడిఓ కార్యాలయంలో ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారంతో 2వ రోజుకు చేరుకుంది. ఈ సందర్బంగా అయన కార్మికులకు సంఘీభావం ప్రకటించి మాట్లాడదారు. కార్మికులకు కనీస వేతనం రూ26 వేలు ప్రకటించడంతో పాటు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. బిఅర్ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో 9 యేండ్లుగా పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. న్యాయమైన డిమాండ్ల సాధనకు పంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మెకు దిగితే కొంత మంది బెదిరింపులకు గురి చేయడం సరికాదన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ, గ్రామ పంచాయతీ జెఎసి, కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ, నాయకులు, గ్రామ పంచాయతీ కార్మికులు మహేష్, కనకయ్య, నవీన్, సంజు, రాయనర్సు, మల్లయ్య, యాదగిరి, రాజమౌళి, మల్లయ్య, శేఖర్, కనకయ్య, బాలనర్సయ్య, కనకవ్వ పాల్గొన్నారు.



రిలే నిరాహార దీఖలో పాల్గొన్న పారిశుద్ధ్య కార్మికులు

### గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలి

**వర్గల్, జూలై 7 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే బతుకులు మారుతాయని అనుకున్నా గ్రామపంచాయతీ కార్మికుల బతుకులు ఏమీ మారడంలేదని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలకు పెంచి మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి వర్గల్ మండల ఎంపిఒకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు వేతనాల పెంపు కోసం సమ్మె చేయడంతో పాటు ప్రభుత్వానికి అనేకసార్లు వినతిపత్రాలు అందజేసినా కార్మికులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. మేడే రోజున రూ.వెయ్యి పెంచినా పెరుగుతున్న ధరలతో ప్రభుత్వం ఇస్తున్న రూ.9,500 వేతనం సరిపోవడంలేద న్నారు. 11వ పిఆర్‌సి ప్రకారం రూ.19,500 కనీస వేత నం నిర్ణయించిందని వాటిని కూడా అమలు చేయని పరిస్థితి ఉందన్నారు. కార్మికులు ఆరోగ్యాలు బాగున్నా బాగోలేకపోయినా ఉదయం నుంచి రాత్రి వరకు పనిచేస్తు న్నారన్నారు. పంచాయతీ కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించి గుర్తింపు కార్డులు, డ్రెస్సులు, సబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదివారం, పండుగ సెలవులకు సైతం వేతనాలు ఇవ్వడంతో పాటు రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, అర్హులైన వారికి కారోబార్లుగా నియ మించాలన్నారు. గ్రామపంచాయతీ యూనియన్ సిఐటియు నాయకులు వెం కటాచారి, చెన్నయ్య, యాదగిరి, బిక్షపతి, చంద్రం, బాబురావు, నారాయణ, నర్సింలు, శేఖర్, ఎల్లం, బాబు, పోచయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

### బెజ్జంకిలో..

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరిం చాలని సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు శుక్రవారం సీపీఎం పార్టీ నాయకులతో కలిసి సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 50 వేల మంది గ్రామ పంచాయతీలోని వివిధ విభాగల్లో పని చేస్తున్నారని తెలిపారు. ఎన్నో యేండ్లుగా విధులు నిర్వహిస్తున్న వారిని క్రమబద్దీకరణ చేయకుండా జాప్యం చేస్తూ మల్టీపర్పస్ విధానాన్ని ప్రవేశపెట్టి కార్మికులతో వెట్టి చాకిరి చేయి స్తున్నారని తెలిపారు. కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగభద్రత కల్పించాలని కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలన్నారు. ప్రమాదంలో మరణిస్తే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేసియా చెల్లించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బోనగిరి లింగం, గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### కొల్చారంలో..

**కొల్చారం, జూలై6 ప్రభాతవార్త:** పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని, పాత బకాయిలను విడుదల చేయాలని పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష రెండవ రోజు కొనసాగింది. శుక్రవారం మండల కేంద్రమై కొల్చారం గ్రామంలోని మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారి ప్రక్కన బస్టాండ్ ఆవరణలో అన్ని గ్రామాల పారిశుద్ధ్య కార్మికులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కర్రె హరి, జయ, బాలు, కృష్ణ, దాసు, చింత శ్రీహరి, ప్రభాకర్, కరుణాకర్, దుర్గయ్య, మల్లేష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

### కౌడిపల్లిలో..

**కౌడిపల్లి, జూలై 7, ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రభుత్వం గతంలో పిఆర్‌సీలో నిర్ణయించిన బెసిక్ ప్రకారం పంచాయతీ కార్మికులకు నెలకు రూ. 19 వేల వేతనం చెల్లించి తీరాలని మండల కారోబారుల సంఘం అధ్యక్షులు భుజిరంపేట యేల్లం డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్మికుల సమ్మేలో భాగంగా రెండవ రోజైన శుక్ర వారం నాడు కౌడిపల్లి మండల వ్యాప్తంగా ఉన్న పంచాయతీ కార్మికులు కారోబార్ల సంఘం అధ్యక్షులు యేల్లం ఆధ్వర్యంలో సమ్మేలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు పంచాయతీలలో పనిచేసే కార్మికులను శాఖల వారిగా కేటాయించి స్వీపర్లకు నెలకు వేతనం రూ. 15,900/-లు మిగుత సిబ్బంది కారోబార్, పంపు ఆఫరేటర్, ట్రాక్టర్ డ్రైవర్లకు నెలకు రూ. 19,500/- లు నెలసరి వేతనాలుగా చెల్లించి, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. యావత్తు ప్రపంచ వ్యాప్తంగా కరోనా మహమ్మారితో భయభ్రంతులకు గురైతున తరుణంలో గ్రామ పంచాయతీ కార్మికులు తమ ప్రాణాలను సైతం పన్నంగా పెట్టి ప్రజలకు సేవలు అందించిన మాపై ప్రభుత్వం సవితి ప్రేమ చూపించడం సిరయైనది కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 51 జీవోను వెంటనే రద్దు చేసి పంచాయతీ కార్మికులకు రోజువారిగా 8 గంటల పని దినాలను కల్పించి, ఆదివారం సెలవు దినంగా ప్రకటించి తగు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఈయన తోపాటు మండల వ్యాప్తంగా ఉన్న పంచాయతీ కారి ్మకులు, కారోబార్లు, పంచాయతీ ట్రాక్టర్ల డ్రైవరులు తదితరలు పాల్గొన్నారు.



కౌడిపల్లిలో సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులు



మోడీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న మోడీ విధానాలు

-సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య

హుస్నాబాద్, అక్కన్నపేట, జూలై 07, ప్రభాతవార్త

ప్రధాని మోడీ విధానాలు కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్నాయని సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, కాంగ్రెస్ పార్టీ అక్కన్నపేట మండల అధ్యక్షులు జంగపల్ల ఐలయ్యలు మండిపడ్డారు. శుక్రవారం రోజున హుస్నాబాద్ పట్టణంతో పాటు అక్కన్నపేట మండల కేంద్రంలో రాహుల్‌గాంధీ కేసు విషయంలో గుజరాత్ హైకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ ఆ పార్టీ నాయకులతో కలసి మోడీ దిస్టిబొమ్మను దగ్ధం చేశారు. ప్రధానీ మోడీ కి దమ్ముంటే పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలకు వెంటనే సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రశ్నించే రాహుల్ గాంధీపై బిజెపి అక్రమ కేసులు బనాయిస్తూ న్యాయ వ్యవస్థలో సైతం జోక్యం చేసుకుంటూ ప్రతిపక్ష నేతలకు వ్యతిరేకంగా తీర్పులు వచ్చేలా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. దేశ సంపదను మోడీ ప్రభుత్వం ఆదానీకి దోచి పెడుతున్నారని ఆరోపించారు. పేద ప్రజల కోసం పని చేసే నిఖార్సయిన నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు భూక్య సరోజన, వల్లపు రాజు, నాయకులు ఐలయ్య, వెంకటస్వామి, వెన్న రాజు, బాలయ్య, సుధాకర్, బాబుతో పాటు అక్కన్నపేటలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాండ్రాల దాము, నాయకులు ముకుందరెడ్డి, మల్లారెడ్డి, అక్కన్నపేట, రాజు, బాల్‌రాజు, రవి, మునిరాజ్, ఎల్లయ్య, త్రిమూర్తి, రాజు, రవిందర్, లాలునాయక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తరచూ చెడిపోతున్న విద్యుత్ నియంత్రీకరణ

-సబ్‌స్టేషన్‌ను ముట్టడించిన రైతులు



విద్యుత్ సబ్ స్టేషన్‌ను ముట్టడించిన రైతుల దృశ్యం

**పాపన్నపేట, జూలై 7, ప్రభాతవార్త:** వ్యవసాయ క్షేత్రంలోని విద్యుత్ నియంత్రీకరణ మాటి మాటిని చెడిపోతుండటంతో ఆగ్రహించిన రైతులు విద్యుత్ సబ్ స్టేషన్‌ను ముట్టడించి నిరసన తెలిపిన సంఘటన శుక్రవారం మండల పరిధిలోని పొడ్చెన్‌పల్లిలో చోటు చేసుకుంది. పొడ్చన్‌పల్లి విద్యుత్‌సబ్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీ నగర్ ప్రాంతంలోని వ్యవసాయ క్షేత్రాలకు విద్యుత్ సరఫరా అవుతుంద. గత నెల రోజులుగా విద్యుత్ సరఫరా సక్రమంగా సరఫరా కాకపోతుండటంతో రైతులు పంట పొలాలకు సాగునీటిని సరఫరా చేసుకోలేక పాట్లు పడాల్సి వస్తోంది. విద్యుత్ నియంత్రరణను బాగు చేయించినా తిరిగి చెడిపోవడం, మళ్లీ రిపేరు చేయించిన తిరిగి మరమ్మత్తులకు గురిఅవుతుండటంతో ఆవేదన చెందిన రైతులు విద్యుత్ సబ్ స్టేషన్‌ను విద్యుత్ నియంత్రణతో చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. విద్యుత్ ఏడిని రైతులు సంప్రదించగా పొంతన లేని సమాదానాలుచెబుతున్నాడని రైతులు విచారం వ్యక్తం చేశారు. సబ్‌స్టేషన్‌ను ముట్టడించిన రైతుల సమస్యలను తెలుసుకున్న లైన్‌మెన్ వేణు స్థానిక ఎఈ దృష్టికి సమస్యను తీసుకుపోగా వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామి చేయడంతో రైతులు శాంతించారు. అధికారులు వెంటనే సమస్యను పరిష్కరించి విద్యుత్ సరఫరా అయ్యేలా చూడాలని లేకుంటే ధర్నా నిర్వహించాల్సి వస్తుందని రైతులు హెచ్చరించారు.

## అక్బర్‌పేట భూంపల్లి నూతన అధ్యక్షుడిగా అక్కపల్లి బాల్ నర్సగౌడ్

**దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), జూలై 7, ప్రభాతవార్త:** దుబ్బాక నియోజకవర్గంలోని అక్బర్‌పేటభూంపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా అక్కపల్లి బాల్ నర్సగౌడ్‌ని నియమించడం జరిగింది. ఈ సందర్బంగా అక్బర్‌పేటభూంపల్లి మండల కేంద్రాంలో కాంగ్రెస్ కార్యవర్గం, కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించడం జరిగింది. నూతన అధ్యక్షుడు బాల్ నర్సగౌడ్ మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి మాకు మండల పదవి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి, దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మద్దుల సోమేశ్వర్ రెడ్డి, మద్దుల గాల్‌రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ భలోపేతానికి కృషి చేస్తామన్నారు. వచ్చె ఎన్నికలో దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. మండల ఉపాధ్యక్షుడు గజబింకర అశోక్, కార్యదర్శి ఇస్తారు చిన్న నారాయణ పాల్గొన్నారు.



అక్కన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరుగుదొడ్ల దుస్థితి దృశ్యం

### అక్కన్నపేట ప్రభుత్వ పాఠశాలలో

## మరుగుదొడ్ల పరిస్థితి దారుణం

### వెళ్ళేందుకు జంకుతున్న విద్యార్థినులు

అక్కన్నపేట, జూలై 7, ప్రభాతవార్త

హుస్నాబాద్ డివిజన్‌లో నూతనంగా ఏర్పాటయిన మండలంలో అభివృద్ధి పోకడలు ఏమాత్రం కానరావడంలేదు. దిలా ఉండగా బడిబాట పేరుతో మన ఊరు మన బడి పేరుతో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్న విద్యాశాఖ అధికారులు పాఠశాల వసతులపై మాత్రం పట్టించుకోడవడం లేదనే విమర్శలు వినవస్తున్నాయి. పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న చిన్నారులు విద్యాలయలంలో తీవ్ర నరకాన్ని చవిచూస్తున్నారని పలువురు పోషకులు ఆరోపిస్తున్నారు. పాఠశాలలోని మరుగుదొడ్లు, మూ త్రశాలలు పూర్తిగా ధ్వంసమైపోయినా విద్యాశాఖకు చెందిన ఎంఇవో నర్సింహారెడ్డి, ప్రభుత్వ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలోతు గంగాధర్‌నాయక్‌లు ఈ మరుగుదొడ్లపై దృష్టిసారించకుండా పై అధికారుల దృష్టికి తీసుకెళ్ళి మరమ్మత్తులు నిర్వహించేందుకు పాటుపడకుండా పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పోషకులు మండిపడుతున్నారు. పాఠశాలలో విద్యార్థుల్లో అబ్బాయిలు బహిరంగ ప్రదేశాలకు వెళ్ళి తమ పనులను ముగించుకుంటుండగా విద్యార్థినుల పరిస్థితి మాత్రం దారుణంగా తయారై నరకం చూడాల్సిన దుర్భర పరిస్థితులు నెలకొన్నాయని సమాచారం. పాఠశాలలో కేవలం మరుగుదొడ్లు, మూత్రశాలల విషయమే కాకుండా కనీస వసతులైన కుర్చీలు సైతం లేకుండా పాఠశాలలో పంతుళ్ళు సైతం ఇబ్బందులకు గురికావాలసివస్తోంది. ఇటీవల పాఠశాలకు హుస్నాబాద్ మున్సిఫ్ మేజి స్ట్రేట్ సందర్శించినపుడు సైతం కుర్చీలు లేకుండా ఇక్కట్లకు గురి కావలసిన పరిస్థితులు నెలకొన్నాయి. పాఠశాలలో తరగతులు జరుగుతుండగా సైతం కోతులు వచ్చి చిందరవందర చేస్తూ పాఠశాల విద్యాబోధనకు ఆటంకాలు కలిగిస్తున్నట్లు పోషకులు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు మంచినీటి ట్యాంకు లీకేజి అవుతూ ట్యాక్‌లో నీరు లేక చిన్నారులు ఇక్కట్లకు గురి కావలసి వస్తోంది. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖాధికారులు ప్రభుత్వానికి నివేదికలు పంపి మరమ్మతు_లు నిర్వహించేలా చేయాలని పోషకులు, మండలంలోని ప్రజలు కోరుతున్నారు.

## పార్టీలో కష్టపడే నాయకులకు ఎల్లప్పుడు గుర్తింపు ఉంటుంది

పీసీసీ ఉపాధ్యక్షులు సురేష్‌శెట్కార్

**నారాయణఖేడ్, జూన్ 7 ప్రభాతవార్త** కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే నాయకులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడు గుర్తింపు ఉంటుందని పీసీసీ ఉపాధ్యాక్షులు సురేష్‌శెట్కార్ అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్‌లో సురేష్‌శెట్కార్ స్వగృహంలో ఏర్పాటు చేసిన నూతనంగా ఎన్నికైన నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ఆయా మండలాలకు నూతనంగా ఎన్నికైన అధ్యక్షుల సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పీసీసీ ఉపాధ్యక్షులు సురేష్‌శెట్కార్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి కట్టుగా ఉండి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూణమాఫీ , నిరుద్యోగ సహయం, అమలు చేస్తామని అన్నారు. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్‌శెట్కార్, నారాయణఖేడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహేర్‌అలీ, మనూరు మండల కాంగ్రెష్ పార్టీ అధ్యక్షులు సుభాస్‌పాటిల్, పెద్దశంకరంపేట మండల అధ్యక్షులు మధు, నాగల్‌గిద్దా మండల అధ్యక్షులు మానిక్‌రావు, కంగ్టి మండల అధ్యక్షులు మల్లారెడ్డి, కల్హేర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోచన్న, నిజాంపేట మండల అధ్యక్షులు శంకర్‌గౌడ్, సిర్గా పూర్ మండల పార్టీ అధ్యక్షులు మనిష్‌పాటిల్, రాష్ట్ర బీసీసెల్ ప్రధాన కార్యదర్శి జనార్ధన్, మున్సిపల్ కౌన్సిలర్లు వివేకానంద, సద్దాం, హన్మాండ్లు, మజీ జడ్పీటీసీ చందర్‌నాయక్, రూప్‌సింగ్ పాల్గొన్నారు.

## ఇంటింటికి మొక్కల పంపిణీ

**చిన్నశంకరంపేట, జూలై 7, ప్రభాతవార్త:** హరితహారంలో భాగంగా మండల పరిధి గజగట్లపల్లిలో సర్పంచి మీనా శుక్రవారం ఇంటింటికి మొక్కలను పంపిణి చేశారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని, గ్రామం పచ్చదనంతో ఉన్నప్పుడే అందరు ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్, ఉప సర్పంచి యాదగిరి, రవిందర్, నరేష్‌గౌడ్, గిర్కల యాదగిరి, సత్తయ్య పాల్గోన్నారు.

## విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

**కొండపాక, జూలై 7, ప్రభాతవార్త** కుకునూరుపల్లిలో శుక్రవారం హైటెక్ సీటికి చెందిన మెడికేర్ హస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రామంలోని 536 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వైద్యులు అదిత్య, సుచరిత, నిఖిల్ పరీక్షలు నిర్వహిం చారు. మేనేజర్లు అనిల్ కుమార్, సంతోష్, శ్రీపాద్, మండల కో అప్షన్ సభ్యులు అజీముద్దిన్, ఉప సర్పంచ్ బాలాగౌడ్, నాయకులు సంపత్, నాగరాజు, పేర్ల రమేష్ పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి పరామర్శ

**జగదేవ్‌పూర్, జూలై 7 (ప్రభాతవార్త):** జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తీగుల్ గ్రామానికి చెందిన కుమ్మరి పెంటయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎంబిసి చైర్మన్ తాడూరి శ్రీనివాస్ శుక్రవారం మృతుని కుటుంబసభ్యులు అయిన బిఆర్ఎస్ నాయకుడు కుమ్మరి ఐలయ్యను పరామర్శించారు. పరామర్శించిన వారిలో జగదేవ్‌పూర్ పిఎసిఎస్ డైరెక్టర్ కామల్ల భూమయ్య, మాజీ ఎంపిటిసి గర్నెపల్లి కోటయ్య, బిజెపి జిల్లా నాయకులు గర్నెపల్లి కృష్ణమూర్తి, బూర్గుపల్లి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, జూలై 7 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన ఉప్పరి సాయిలు అనారోగ్యం కారణంగా ఇటీవల మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న మండల బిఆర్ఎస్ బిసిసెల్ అధ్యక్షుడు, రాష్ట్ర సేవారత్న అవార్డు గ్రహీత మేకల కనకయ్యముదిరాజ్ శుక్రవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.4వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఆయనతో పాటు నాయకులు ఉప్పరి యాదగిరి, చెక్కల రమేష్, చిన్నబోయిన శ్రీను, మహేష్ తదితరులు ఉన్నారు.

## ఎస్సీ కాలనీకి జైభీమ్ నగర్‌గా నామకరణం



జైభీమ్ నగర్ బోర్డును ఏర్పాటుచేస్తున్న దృశ్యం

**జగదేవ్‌పూర్, జూలై 7 (ప్రభాతవార్త):**

జగదేవ్‌పూర్ మండలకేంద్రంలోని దళితవాడ గతంలో ఎస్సీ కాలనీగా పిలువబడేది. దానిని శుక్రవారం దళితుల పెద్దమనుషుల సమక్షంలో జైభీమ్ నగర్‌గా నామకరణం చేసి స్థానిక ఎంపిపి బాలేషంగౌడ్, సర్పంచ్ లక్ష్మిశ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో మచ్చ గణేష్, మచ్చ దినేష్‌ల సహకారంతో జైభీమ్ నగర్ బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్. అంబేద్కర్ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు కృషి చేస్తామని, అంబేద్కర్ చూపిన బాటలో అందరూ పయణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, స్థానిక ఉప సర్పంచ్ బింగి మల్లేశం, వార్డు సభ్యులు బుద్ద సత్యం, మచ్చ గణేష్, మిట్టపల్లి వెంకటేశం, మాజీ బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొంపల్లి శ్రీనివాస్, వెంకటేశం, కాలనీ పెద్దలు గడ్డం కనకయ్య, మచ్చ చంద్రయ్య, నర్సయ్య, గడ్డం అర్జున్, రామచంద్రం, గడ్డం నర్సింలు, యువ నాయకులు మచ్చ మహేష్, దినేష్, తుర్కపల్లి అరుణ్, గడ్డం నవీన్, గిరి, మచ్చ అరవింద్, విష్ణు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ బాధితుడు మృతి

**దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), జూలై 7, ప్రభాతవార్త:** పాత కక్ష్యలు మనస్సులో పెట్టుకుని ట్రాక్టర్‌తో తొక్కించిన సంఘటన అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామంలో ఈ నెల 3న జరిగింది. భూంపల్లి ఎస్ఐ గంగరాజు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన ఎర్రోల్ల ఎల్లయ్య(62) గొర్రెలను పోషిస్తూ కుంటుంబాన్ని పోషించుకునే వాడన్నారు. ఇదే గ్రామానికి చెందిన నిందితుడైన జిగిరి స్వామికి బాధితుడైన ఎర్రోల్ల ఎల్లయ్యకు గతంలో భూ తగాదాలు ఉండేవన్నారు. పాతకక్ష్యలు మనస్సులు పెట్టుకుని జిగిరి స్వామి గ్రామంలో ఎల్లయ్య గొర్ల కొట్టం వద్ద రోడ్డుపై రోడ్డుకు అడ్డంగా తన స్వంత ట్రాక్టర్ నిలిపారన్నారు. రోడ్డున పోయేవారు కూడా ట్రాక్టర్‌ని రోడ్డుకు అడ్డంగా తీయాలని స్వామిని కోరిన ట్రాక్టర్‌ని తియ్యలేదు. అదే క్రమంలో ఎర్రోల్ల ఎల్లయ్య తన గొర్లను అడవి నుండి కొట్టంలోకి తీసుకు పోతున్న క్రమంలో పాత కక్ష్యను మనస్సులో పెట్టుకుని చంపాలనే ఉద్దేశంతో ట్రాక్టర్‌ని ఎల్లయ్యపై ఈ నెల 3న ఎక్కించాడు. ఎల్లయ్యకు తీవ్ర గాయాలు కాగా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లో గాంధీ ఆసుపత్రికి తరలించారు. అదే రోజు ఎల్లయ్య కోడాలు కవిత భూంపల్లి పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయ్యడం జరిగింది. నమోదైన కేసు ఆదారంగా ఈ నెల 6న నిందితుడిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించడం జరిగిందని తెలిపారు. బాధితుడైన ఎల్లయ్య గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతు గురువారం రాత్రి మృతి చెందాడు. మృతి చెందిన విషయం తెలుసుకున్న పోలీస్‌లు స్వామిపై శుక్రవారం మర్డర్ కేసు నమోదు చేస్తూ దుబ్బాక సిఐ కృష్ణ ఈ కేసుపై పరిశోధన చేస్తున్నట్లు భూంపల్లి ఎస్ఐ గంగరాజు తెలిపారు.

## గుర్తు తెలియని యువకుడి మృతదేహం లభ్యం

**కంది, జూలై 7, ప్రభాతవార్త:** జాతీయ రహదారిపై కింగ్స్ దాబా (పాతది) పరిసరాల్లో గుర్తు తెలియని యువకుడి శవాన్ని పోలీసులు గురువారం రాత్రికి గుర్తించారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి వైపు నుంచి హైదరాబాద్‌కు వెళుతున్న దారిలో గుర్తు తెలియని యువకుడు (25 నుంచి 30 మధ్యలోని) గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలై అక్కడికి అక్కడే మృతి చెందినట్లు తెలుస్తోందని ఎస్ఐ వివరించారు. మృతుడు కాశీ కలర్ ప్యాంటు, ఫుల్ షర్టు, బ్లూ కలర్ డ్రాయర్ ధరించి ఉన్నాడన్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి శవాన్ని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపర్చినట్లు పేర్కొన్నారు. శవం ఆచూకీ తెలిస్తే సంగారెడ్డి రూరల్ పోలీసు ఠాణా ఎస్‌హెచ్ఓ 8712656746, పోలీసు ఠాణా 8919785080, సిఐ సంగారెడ్డి రూరల్ 8712656717కు సమాచారం అందించాలని రూరల్ ఎస్ఐ వివరించారు.

## గురుకుల కళాశాలలో ఇంటర్‌లో అడ్మిషన్లు

**కంగ్టి, జూలై 7, ప్రభాతవార్త:** మండలంలోని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్‌లో విద్యను అభ్యసించేందుకు అడ్మిషన్లకై (మిగిలిపోయిన సీట్లు) ధరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రాయ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కళాశాలలో ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరంలో సీఈసీ, హెచ్‌ఈసీలో విద్యను అర్జించేందుకు సీట్లు మిగిలి ఉన్నాయని, మిగిలిన సీట్లకు గాను ఎస్‌టి విద్యార్థులు ధరఖాస్తులు చేసుకోవాలని, ఆసక్తి గల విద్యార్థులు టీసీ, బోనఫైడ్, కుల, ఆదాయ, నివాస, ఫిజికల్ ఫిట్నెస్ ధృవీకరణ పత్రాలతో ఆధార్ కార్డు, 4 పాస్ ఫోర్ట్ ఫోటోలు తీసుకువచ్చి నేరుగా కళాశాలలో జాయిన్ కావచ్చని ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాయ్, రీజినల్ కో-ఆర్డినేటర్ పీఎస్ కళ్యాణిలు వివరించారు.

## పట్టణంలో ఘనంగా కలశాల ఊరేగింపు



కలశాల ఊరేగింపులో పాల్గొన్న పులిమామిడి రాజు దృశ్యం

**సదాశివపేట, జూలై 7, ప్రభాతవార్త:** పట్టణంలోని చాపలకేరిలో ఆశాడ మాస భోనాల కార్యక్రమంతో పాటు శ్రీ మహాంకాళి ఆలయ 27వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కలశాల ఊరేగింపు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. పట్టణంలోని ఆయా వాడల గుండా తబలా వాయిద్యాల మధ్య నిర్వహించిన కలశాల ఊరేగింపు భక్తులను ఆకట్టుకుంది. భక్తి శ్రద్దల తో నిర్వహించిన కలశాల ఊరేగింపులో బిఆర్ఎస్ రాష్ట్ర నేత, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు, మున్సిపల్ కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, గారెల తుల్జారాం, శ్రీ మహాంకాళి ఆలయ కమిటి బాధ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యాసామగ్రి అందజేత



విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేస్తున్న దృశ్యం

**రామచంద్రాపురం, జులై 7, ప్రభాతవార్త:** భారతీ నగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీలో ఎంపిపిఎస్ పాఠశాలలో విద్యార్థులకు స్థానిక కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి అందచేశారు. సేల్స్ ఫోర్స్ బిజినెస్ టెక్నాలజీ, యునైటెడ్ వే ఆఫ్ హైద్రాబాద్ సంస్థల ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యను ఆర్జిస్తున్న 2వందల మంది విద్యార్థులకు కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి శుక్రవారం నోటు పుస్తకాలు, పెన్సిల్స్‌లు అందచేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో చదువుకు దూరం అవతున్న పేద విద్యార్థులకు చేయుత అందించేందుకు ముందుకు వచ్చిన వారిని అభినందించారు. పాఠశాల పరిసరాల్లోని అంగన్‌వాడి కేంద్రాన్ని పరిశీలించి త్వరలోనే భవనానికి మరమ్మత్తులు చేయిస్తామని సేల్స్ ఫోర్స్ బిజినెస్ టెక్నాలజీ కంపెనీ వారు హామి చేశారన్నారు. కార్యక్రమంలో యునైటెడ్ వే ఆఫ్ హైద్రాబాద్ సంస్థ కో-ఆర్డినేటర్ శేఖర్, టీచర్ రజిత, బిఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షులు నరసింహా, డివిజన్ మైనార్టీ అధ్యక్షులు అజీముద్దీన్, నాయకులు కృష్ణగౌడ్, గౌస్, కుత్బుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని ప్రజల అవసరాలకు కేటాయించాలి

**గోవింద్‌రాజ్‌పల్లి సర్పంచ్ బి.సునీతారాజు**

**హత్నూర జులై 7,ప్రభాతవార్త:** హత్నూర మండలంలోని గోవింద్‌రాజ్‌పల్లి గ్రామం పరిధిలోని సర్వే నెంబర్ 5లోని ప్రభుత్వ భూమిని గ్రామాంలోని ప్రజల అవసరాలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని గతంలో చాలసార్లు జిల్లా,మండల రెవెన్యూ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికి సంబందిత అధికారులు తమ వినతులను పట్టించుకోకుండా, ఇతరులపై పట్టామార్పిడి చేశారని గోవింద్‌రాజ్‌పల్లి గ్రామ సర్పంచ్ బి.సునితారాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ అవరాలకు కావాలని గ్రామసభలో తీర్మానం కూడ చేయడం జరిగిందని అన్నారు. అయినా అధికారులు అవేవి పట్టించుకోకుండా పట్టా మార్పిడి చేశారని అన్నారు. ప్రస్తుతం ఆస్థంలో తెలంగాణ క్రీడా ప్రాంగాణం కొనసాగుతుందని అన్నారు. అధికారులు ఇప్పటికైన, తమ వినతిపై తగిన చర్యలు తీసుకొని ప్రజల అవసరాలకు ఉపయోగపడేలా స్థలం కెటాయింపుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కోరారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ మద్దతు

**నర్సాపూర్, జులై 7, ప్రభాతవార్త:** తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తు గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల సంఘాల అధ్వర్యంలోగ్రామ పంచాయతీ సిబ్బంది స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మెను నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ నిరవధిక సమ్మె కు తమ పూర్తి మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్ మాట్లాడుతూ పిఆర్‌సి నిర్ణయించిన ప్రకారం మినిమం బేసిక్ 19 వేలు వేతనాలు చెల్లించాలని, కారోబార్,బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శులు గా నియమించాలని, ప్రమాదంలో మృతి చెందిన వారికి దహన సంస్కారాల కోసం 30 వేలు ఇవ్వాలని,కుటంభంలో ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలని, ఇన్సురెన్స్ పథకంలో 5 లక్షలు పెంచాలని, 8 గంటల పనివిదానాన్ని అమలు చేయాలని,జాతీయ ఆర్జిత సెలవు దినాలను అమలు చేయాలన్న తదితర డిమాండ్ లను వెంటనే అమలు చేయాలన్నారు.ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్, మాజీ జడ్‌పిటీసి శ్రీనివాస్‌గుప్త, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, రుస్తుంపేట ఎంపిటిసీ అశోక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుల మల్లేషం, మైనార్టీ సెల్‌అధ్యక్షులు అజ్మత్, మాల మహనాడు జిల్లా అధ్యక్షులు దడిగె నరేశ్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు శివప్రసాద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ఎంఎస్ఎంఈ దినోత్సవం సందర్భంగా సరళీకృత రిజిస్ట్రేషన్

ప్రపంచ ఎంఎస్ఎంఈ దినోత్సవం సందర్భంగాఅమెజాన్ ఇండియా భారతదేశంలోని వ్యాపారాల కోసం ఆన్‌బోర్డింగ్ అనుభవాన్ని సరళంచేయడమే కాకుం డా ఆన్‌బోర్డింగ్‌ను పూర్తి చేసేందుకు తెలివైన సూచనలు కిటకులను అందిస్తూ క్రమబద్ధీకరించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రవేశపెట్టింది.ఈ కొత్త మెరుగైన ప్రక్రియ అమెజాన్ ఇన్‌లో విక్రయదారులుగా శ్రమరహితంగా పేర్లు నమోదు చేసు కునేందుకు కేవలం స్మార్ట్‌ఫోన్‌ను ఉపయోగించి తమ విక్రయాల ప్రయాణాన్ని ప్రారంభించేందుకు విక్రేతలకు అనుమంతిస్తుంది.

# కేజీవీల్స్‌తో దర్జాగా రోడ్లపైకి ట్రాక్టర్లు

## ధ్వంసం అవుతున్న రహదారులు .. పట్టించుకోని అధికారులు



రహదారిపై కేజీవీల్స్‌తో ట్రాక్టర్‌ను నడిపిస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట,జూలై 7, ప్రభాతవార్త:** రహదారులు నిర్మించి ఏడాది కాకముందే అధికారుల నిర్లక్ష్యం వల్ల అవి ఎక్కువ రోజులు ఉండకపోవడంతో ప్రజాధనం వృధాగా మారుతున్నదని అధికారులు పట్టడం లేదు. ప్రభుత్వం ఎంతో వ్యయంతో ప్రజలకు మెరుగైన సుఖవంతమైన ప్రయాణం కోసం రోడ్లను ఏర్పాటు చేస్తే కొందరు ట్రాక్టర్ యజమానులు పొలాలలో పనులు చేయడానికి కేజీవీల్స్‌ను రోడ్లపై ఉపయోగించడం వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్నాయి. మండలంలోని మారుమూల గ్రామాలైన గజగట్లపల్లి, మడూర్,శాలిపేట,టి మాందాపూర్, ధర్పల్లి, జంగరాయి, సూరారం,ఖాజాపూర్, చందాపూర్, చందంపేట, కొండాపూర్ తదితర గ్రామాలు వ్యవసాయ రంగంపైనే ఆధారపడినవే. ఈ రంగంలో కాలక్రమేనా వచ్చిన మార్పుల కారణంగా అధిక శాతం రైతులు పొలాల్లో దుక్కి దున్నాలన్నా నాట్లు వేయాలన్నా సొంత లేదా కిరాయి ట్రాక్టర్లను వినియోగిస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉంది కాని పొలాలకు వెళ్లడానికి కేజీవీల్స్‌ను వినియోగించి తారు సీసీ రహదారులపై ట్రాక్టర్లు నడపడం వల్ల ఆ రహదారులు ధ్వంసం అవుతున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేజీవీల్స్‌తో ట్రాక్టర్లు తారు రహదారులపై నడిపితే రూ.5వేల జరిమానా,లేదా వాహనాన్ని సీజ్ చేయాలి. కాని ఈ విషయంలో సంబంధిత శాఖ అధికారులు స్పందించిన పాపాన పోలేదని ఆరోపణలు ఉన్నాయి. తమ కళ్ల ముందే కేజీవీల్స్ వేసుకొని ట్రాక్టర్లు తిరుగుతున్నా అధికారులు కన్నెత్తి చూడకపోవడం వారి పనితీరుకు నిదర్శనం అని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. రహదారులు నిర్మించి ఏడాది కాకముందే ధ్వంసమై రూపం లేకుండా పోతున్నాయని వారు తెలిపారు. ఈ రహదారులపై వాహనాలు అదుపు తప్పుతున్నాయని పలువురు వాహనచోదకులు తెలిపారు. టి.మాందాపూర్ నుండి మిర్జాపల్లికి వెళ్లె రహదారి పూర్తిగా అధ్వాన్నంగా మారగ రాత్రి సమయాల్లో వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారని గజగట్లపల్లి టి మాందాపూర్ గ్రామస్తులు తెలిపారు. గత రెండు మూడు సంవత్సరాల క్రితం గజగట్లపల్లి గ్రామంలో ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన సీసీ రహదారులపై ట్రాక్టర్ యజమానులు కేజీవీల్స్‌తో ట్రాక్టర్లు దర్జాగా నడపడం వల్ల ధ్వంసం అవుతున్నాయని ఆ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

తాజాగా ఖాజా పూర్ నుండి సంకాపూర్ వెళ్లే ప్రధాన రహదారిపై ఆదివారం ఓ ట్రాక్టర్ యజమాని ఇలా ట్రాక్టర్‌కు కేజీవీల్ వినియోగించి వెళ్తున్నాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తారు, సీసీ రహదారులపై కేజీవీల్స్ ట్రాక్టర్లు తిరగకుండా చర్యలు తీసుకుంటూ రహదారులను కాపాడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. దీనిపై సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించి రైతులకు అవగాహన కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.



అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణలో పాల్గొన్న గ్రామస్తులు అధికారులు

## ఎట్టకేలకు చిప్పల్‌తుర్తిలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

**నర్సాపూర్,నర్సాపూర్ రూరల్, జులై 7.ప్రభాతవార్త:** నర్సాపూర్ మండలం చిప్పల్‌తుర్తి గ్రామంలో వివాదాల మధ్యన గత రెండు సంవత్సరాలుగా నిలిచి పోయిన డాక్టర్ బిఆర్ అంబెద్కర్ విగ్రావిష్కరణ గ్రామస్తుల, అధికారుల అధ్వర్యంలో ఎట్టకేళకు డాక్టర్ బిఆర్ అంబెద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణ చేయడం జరిగింది.డాక్టర్ బిఆర్ అంబెద్కర్ విగ్రహాన్ని గ్రామంలో ఎక్కడ ఆవిష్కరణ చేయాలంటు గ్రామస్తులకు అంబెద్కర్ సంఘాల ఇరువురి గత రెండు సంవత్సరాలు స్థల వివాదం నెలకొంది. ఈమేరకు గురువారం నర్సాపూర్ సిఐ షేక్ లాల్ మధార్ అధ్వర్యంలో ఎంపిఓ వైద్యశ్రీనివాస్, ఎస్ఐ శివకుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేఖ లు గ్రామంలో గ్రామస్తుల సమక్షంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో పాల్గొన్న అధికారులు, గ్రామపస్తులు అందరి సమక్షంలో ఇన్ని రోజులుగా నెలకొన్న వివాదాన్ని పరిష్కరించారు. ఈ అందరి సమ్యక్షంలో డాక్టర్ బిఆర్ అంబెద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది, కాగా ఈ వివాదాన్ని పరిష్కరిచడంలో సిఐషేక్‌లాల్ మదార్, ఎస్ఐ శివకుమార్, ఎంపిఓ వైధ్య శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సురేఖలు కలిసి ఈ వివాదాన్ని పరిష్కరించినందులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



చేబర్తిలో జెండా ఆవిష్కరించి నినాదాలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**మర్కుక్, జులై 7 (ప్రభాతవార్త):** ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావం, మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా మండల పరిధిలోని చేబర్తిలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ చేబర్తి మహేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంజెఎఫ్ సీనియర్ నాయకులు జాలని యాదగిరి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు చాట్లపల్లి సత్యంలు హాజరై మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 1994 జులై 7న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో 20 మంది సభ్యులతో ఎమ్మార్పీఎస్‌ను స్థాపించి 29 సంవత్సరాలలో మాదిగ ఉప కులాలకు ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ ఫలాలను అందించారని తెలిపారు. సామాజికంగా న్యాయ పోరాటం చేసి అన్ని కులాలకు ఆరోగ్యశ్రీ, వితంతులకు, వృద్దులకు పెన్షన్ పెంపు, ఎస్సీలకు రిజర్వేషన్‌లో ప్రమోషన్, రేషన్ షాపుల్లో బియ్యం కోటా పెంపు, 29 సంవత్సరాలు అనేక పోరాటాలు చేసి అట్టి ఫలాలను అన్ని వర్గాలకు అందించిన ఘనత మంద కృష్ణది అన్నారు. గతకొన్ని సంవత్సరాలుగా ఎంఎస్‌పి స్థాపించి రాజ్యాధికార దిశగా పయణిస్తున్న సందర్భంగా రాబోవు రోజుల్లో ఎంఎస్‌పి పార్టీకి సబ్బండ కులాలు ఓట్లు వేసి మందకృష్ణ మాదిగను ముఖ్యమంత్రిని చేసే దిశగా భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు చాట్లపల్లి శ్రీరాములు, బొమ్మని బాలకృష్ణ, ఎల్కంటి రాజశేఖర్, భానుకుమార్, ప్రదీప్, కుమార్, హరీష్, చంద్రం, బాబు, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

### జహీరాబాద్‌లో..

**జహీరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పిఎస్) 29వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని వసతి గృహం వద్ద జండాను ఎంఎస్‌పి సంగారెడ్డి జిల్లా ఇంచార్జి అబ్రహం మాదిగ ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు అబ్రహం మాదిగ, మాతంగి చిరంజీవిలు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకంణను త్వరలోనే కేంద్ర ప్రభుత్వం సుముఖంగా ఉన్నట్లు పేర్కొన్నారు. కేంద్రం వర్గీకరణకు సముఖంగా ఉన్నా వర్గీకరణ వ్యతినేక శక్తులు అడ్డుకోవడానికి కుతంత్రాలు పన్నుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. త్వరలోనే చలో హైద్రాబాద్ కార్యక్రమం ఉంటుందని, కార్యక్రమనికి పెద్ద సంఖ్యలో మాదిగలు చేరుకునేలా ఎవరికి వారు కృషి సల్పాలన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వై నరోత్తం, ఎంఆర్‌పిఎస్ ఎంఎస్సీ మాదిగ జర్నలిజం ఫెడరేషన్, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు కె నవీన్ కుమార్, ఆరన నర్సింలు, రాజేందర్, జైరాజ్, ఉల్లాస్, కిట్టు, సుందర్, మైఖైల్, సుకుమార్, బబ్లూ, చంటి, విజయ్, అమ్రాజ్, మోమన్, మోసేపు, మధు, మనోజ్, టింకు, జనార్ధన్, ప్రభాకర్, సురేష్, ధన్‌రాజ్, మహేందర్, విజయ్, శ్రీకాంత్, తరుణ్, మహ్మద్, అజీమ్, జైసింగ్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవంను జరుపుకుంటున్న నాయకుల దృశ్యం



కార్పెడ్ సంస్థ కార్యాలయం ప్రారంభించిన దృశ్యం

## నూతనంగా కార్పెడ్ సంస్థ కార్యాలయం ప్రారంభం

**కౌడిపల్లి, జూలై 7, ప్రభాతవార్త:** నేటి సమాజంలో బాలల హక్కుల పరిరక్షణ కోసం, బాల్య వివాహాలను అడ్డుకోవడం కోసం, బాల కార్మికులే లేని గ్రామాలుగా తీర్చి దిద్దడానికి మండల కేంద్రమైన కౌడిపల్లిలో సెంటర్ ఫర్ యేక్షన్ రీసర్చ్ అండ్ పిపుల్స్ డెవెలప్మెంట్ (కార్పెడ్ )స్వచ్ఛంద సంస్థ నూతన కార్యాలయంను శుక్రవారం నాడు ప్రారభించారు. కార్పెడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి మమత మాట్లాడుతు మండల వ్యాప్తంగా బాల్య వివాహాలను అడ్డుకోవడం తోపాటు బాల కార్మికులు లేని గ్రామాలుగా ఈర్చిదిద్దాలనే ముఖ్య ఉద్దేశంతో కైలాస్ సత్యార్థి చిల్డ్రెన్స్ ఫౌండేషన్ సహాకారంతో ఆక్సెస్ టు జస్టిస్ బాలల హక్కుల ఉద్యమాన్ని నిర్మించి తీరుతామన్నారు. నేటి నుండి ప్రతి రోజు గ్రామాల వారిగా తమ ప్రతినిథులు వెళ్లి బాల్యవివాహాల నివారణపై ప్రజలకు అవగహన కల్పిస్తామని ఆమె తెలిపారు. బాల బాలికలకు లైంగిక వేదింపులు, అక్రమ రవాణా నుండి రక్షణా భద్రత కలిగిన జీవనం కోనసాగించాలని అనేదే ఆక్సెస్ టు జస్టిస్ ఉద్యమ ముఖ్య ఉద్దేశం అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఈమె తోపాటు కార్పెడ్ సంస్థ ప్రతినిథులు దుర్గమని, సత్యనారాయణ, సంధ్య, నాగేంద్ర బాబు తదితరలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేసే ఏకైక సంఘం టిఎన్జీవోస్ సంఘం

**జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పరమేశ్వర్,విక్రమ్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు పరమేశ్వర్

**సిద్దిపేట రూరల్, జూలై 7, ప్రభాతవార్త :** ఉద్యోగంలో చేరిన తర్వాత ఉద్యోగుల హక్కుల కోసం పోరాడే సంఘం టీఎన్జీవోస్ సంఘమని అ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గ్యాదరి పరమేశ్వర్, కొమాండ్ల విక్రమ్‌రెడ్డిలు అన్నారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ అఫీసర్స్ యూనియన్ సిద్దిపేట కలెక్టరేట్, సిద్దిపేట యూనిట్ ఎన్నికలో శుక్రవారం ఉద్యోగుల సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. గత 75 యేండ్ల నుంచి టీఎన్జీవో సంఘం ఉద్యోగుల అవసరాలకు అనుగుణంగా పని చేస్తున్న ఏకైక సంఘం అన్నారు. తెలంగాణలో ఉద్యోగులు ఎంతో కష్టపడి పని చేస్తున్నారని తెలిపారు. ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన జిల్లా సంఘం దృష్టికి తీసుకరావాలన్నారు. సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

### నూతన కార్యవర్గాలు ఏకగ్రీవంగా ఎన్నిక

సిద్దిపేట కలెక్టరేట్, సిద్దిపేట యూనిట్ ఉద్యోగుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిద్దిపేట కలెక్టరేట్ అధ్యక్షునిగా బాలరాజు, కార్యదర్శిగా నరేష్, సహా అధ్యక్షులుగా ఎన్ఎమ్ నగేష్, కోశాధికారిగా సుమన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే సిద్దిపేట యూనిట్ అధ్యక్షులుగా మఠం శశిధర్, కార్యదర్శిగా పవన్‌కుమార్, సహాధ్యక్షునిగా రాంమోహన్, కోశాధికారిగా శ్రీనివాసులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా టిఎన్జీవోస్ జిల్లా సహాధ్యక్షులు నిమ్మ సురేందర్‌రడెడ్డి వ్యవహారించారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి అశ్వాక్ అహ్మద్, సిద్దిపేట కలెక్టరేట్, సిద్దిపేట యూనిట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్న కేంద్ర ప్రభుత్వం

**పాపన్నపేట, జులై 7, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య వ్యవస్థ తలదించుకునేలా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం వ్యవహరిస్తోందిన కిసాన్ కాంగ్రెస్ మెదక్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ఏడుపాయల కమాన్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోది దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఏ తప్పు చేయకున్నా రాహుల్ గాంధీపై రాజకీయ ప్రయోజనాల కోసం అనర్హత వేటు వేసి కక్ష సాధింపు చర్యలు తీసుకుంటోందని దుయ్యబట్టారు. భావ ప్రకటన, పత్రికా స్వేచ్ఛను కేంద్ర ప్రభుత్వం హరిస్తోందని, నియంత పాలన సాగిస్తోందని విచారం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో అంబాని అక్రమ సంపాదనపై మాట్లాడితే రెండు సంవత్సరాల పాటు అనర్హత వేటు వేయించాలని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ గుజరాత్ హైకోర్టులో రివ్యూ పిటిషన్ వేస్తే విచారించకుండానే తిరస్కరించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రతో ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నట్లు గుర్తించిన కేంద్రంలోని ప్రభుత్వం రాహుల్‌గాంధీని ఇబ్బందులు పెట్టేందుకు కుతంత్రాలు పన్నిందని దుయ్యబట్టారు. కర్ణాటక ప్రజలు కాంగ్రెస్ ను బలపర్చినట్లుగానే తెలంగాణలో సైతం కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టడం తథ్యమన్నారు. కార్యక్రమంలో నాయకులు సంతోష్‌రెడ్డి, సతీస్, రమేష్, నాగరాజు, ఖలీం, అబేద్, యాదగౌడ్, రవి, శ్రీనివాస్, దుర్గయ్య, కిష్టయ్య, చందర్, తదితరులు పాల్గొన్నారు.



ప్రధాన మంత్రి నరేంద్ర మోది దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం



బాలవిహార్ పార్కును పరిశీలిస్తున్న కార్పోరేటర్ పుష్పనగేష్ దృశ్యం

## పార్కును పరిశుభ్రం చేయించిన కార్పోరేట్

**త్వరలోనే పార్కు సుందరీకణ పనులు**

**రామచంద్రాపురం, జులై 7, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధి శ్రీనివాస్ నగర్ కాలనీలోని సండే మార్కెట్ పరిధిలోని బాల విహార్ పార్కులో త్వరలోనే సుందరీకరణ పనులు చేయించి మాడల్ పా ర్కుగా అభివృద్ధి చేయనున్నట్లు కార్పోరేటర్ పుష్ప నగేష్ పేర్కొన్నారు. శుక్రవారం జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బందితో గ్రామస్థుల వినతి మేరకు పార్కులో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగించి పార్కును పరిశుభ్రం చేయించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ పుష్ప నగేష్ మాట్లాడుతూ పార్కును అన్ని హంగులతో సుందరీకరణ చేయించేందుకు నిధులు మంజూరు దశలో ఉన్నాయన్నారు. పార్కులో ఓపెన్ జిమ్, పిల్లలకు ప్లే ఆపరేటర్స్, వాటర్ ఫౌంటేషన్, గ్రీనరీ, నూతన ప్రహారి గోడ, వాల్ పేయింటింగ్స్, పిల్లల బొమ్మలు, చుట్టూ ఫూట్ పాత్, యోగ సెంటర్ తదితర సౌకర్యాలతో పార్కును అభివృద్ధి చేయనున్నామన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి హార్టికల్చర్ మేనేజర్ సమీరా, చంద్రకుమార్ ఇంజనీరింగ్ డీఈ నరేందర్, ఏఈ ప్రభు, సిఎం మల్లేష్, ఎల్వర్తి మల్లేష్, కుమ్మరి సత్యనారాయణ, ఉమాశంకర్, శంకర్ యాదవ్, అంజయ్య తదితరులు ఉన్నారు.

## వరంగల్‌లో మోదీ సభను జయవంతం చేద్దాం

**-కార్యకర్తలకు గోదావరి అంజిరెడ్డి పిలుపు**




విలేఖరులతో మాట్లాడుతున్న గోదావరి అంజిరెడ్డి దృశ్యం

**రామచంద్రాపురం, జులై 7, ప్రభాతవార్త:** ఈ నెల 8వ తారీఖున వరంగల్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు హాజరవుతున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సభను జయవంతం చేయాల్సిన అవసరం ప్రతి కార్యకర్తపై ఉందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావిరి అంజిరెడ్డి సూచించారు శుక్రవారం రామచంద్రాపురం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోది సభకు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని సూచించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్లేష్, భూపాల్‌రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్, కటిక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె



టేక్మాల్‌లో గ్రామ పంచాయితీ కార్మీకులు సమ్మె నిర్వహిస్తున్న దృశ్యం

**టేక్మాల్, జులై 7 ప్రభాతవార్త:** గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఎంఎండిఓ కార్యలయం ముందు సమ్మె కార్యక్రమాన్ని చేపట్టారు. తమ సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. కనీస వేతనం 19 వేలు చేయాలని అమలు చేయా లని, ఉద్యోగ భద్రత కల్పించాలని జిఓ 51ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయితీ కార్మి కుల ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు దహన సంస్కారాల కోసం 30 వేలు ఇవ్వాలని, ఫియఫ్, ఇయస్ఐలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందులో మండల పంచాయితీ కార్మీకుల సంఘం అధ్యక్షులు పెంటయ్య, నాయకులు సదానంధం, మల్లేశం, అం జయ్య సత్యమ్మ, పులేంధర్, రాజు, వీరయ్య సాయిలులతో తదితరులున్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్ఎస్ఎస్ఓ చేయూత



ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న ఎమ్ఎస్ఎస్ఓ సభ్యులు

**రామాయంపేట,జూలై 7, ప్రభాతవార్త:** రామాయంపేట మండలం దామరచెరువు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన యేసుమణి అనే మహిళ గత కొంత కాలంగా క్యాన్సర్ వ్యాదితో బాదపడుతు శుక్రవారం మృతి చెందగా ఈ విషయాన్ని ఎమ్ఎస్ఎస్ఓ సభ్యుల ద్వారా ఎమ్ఎస్ఎస్ఓ చైర్మన్ మైనంపల్లి రోహిత్‌రావు చరవాణి ద్వారా తెలుసుకోని ఆమె అంత్యక్రియలకు తక్షణ సహయంగా రూ.5వేల ఆర్థిక సహాయాన్ని ఎమ్ఎస్ఎస్ఓ సభ్యుల ద్వారా అందించారు. శ్రీధర్, శీలం,శ్రీనివాస్‌రెడ్డి, అజయ్,సాల్వన్‌రాజు, శాంతి, చింటు గ్రామస్తులు పాల్గోన్నారు.

## రామాయంపేట టాపర్‌గా ప్రభుత్వ కళాశాల విద్యార్థి



టాపర్‌గా నిలిచిన విద్యార్థిని సన్మానిస్తున్న దృశ్యం

**రామాయంపేట,జూలై 7, ప్రభాతవార్త:** ఇంటర్మిడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఫలితాలలో రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి పట్టణ టాపర్లుగా నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి తెలిపారు. కళాశాలలో బైపిసి మొదటి సంవత్సరం చదువుతున్న సమన్విత 440 మార్కులకు గాను 428 మార్కులు సాధించి పట్టణ టాపర్‌గా నిలిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఆమెను శాలువాతో సత్కరించి అభినందించారు. పాఠాలు బోధించిన అధ్యాపకులను కళాశాల ప్రిన్సిపల్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఆంజనేయులు, యాదగిరి,స్వామి, బాబురావు తదితరులున్నారు.

### ఐక్యూ నియోప్రో న్యూడిజిటల్ క్యాంపెయిన్‌లో దుల్కర్ సల్మాన్

హైపెర్ఫార్మెన్స్‌స్మార్ట్ ఫోన్‌బ్రాండ్ ఐక్యూ ఇటీవల విడుదల చేసిన నియో 7 ప్రోస్మార్ట్‌ఫోన్ కోసం సూపర్‌స్టార్ దుల్కర్ సన్మాన్ నటించిన స్లీప్ లెస్‌స్టార్ పేరుతోతనతాజా డిజిటల్ ప్రచారాన్ని ప్రారంభిం చింది. దుల్కర్ సన్మాన్ శాంతి, ప్రశాంతత కోసం చూపిస్తున్నప్పటికీ తన పక్కనే ఉంచిన ఐక్యూనియో 7స్మార్ట్‌ఫోన్ వైపు ఆకర్షితుడయ్యే ప్రత్యేకమైన కథాంశంతో ఈ ప్రచారం సాగుతుంది.